జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, మే 07, 2024 పేజీలు - 11



# రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర

బిజెపికి గెలిస్తే రిజర్వేషన్లు రూపు మాపుతోంది

రష్యా మాదిరిగా నియంత పాలనకు పాల్పడుతుంది..

- అంబేద్కర్ విగ్రహాలు తొలగిస్తామంటున్న మూర్ఖులకు ఓటేద్దామా?
- ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు

08

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై
# ఫిర్యాదు చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, మే 6, (ప్రజాజ్యోతి): సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను మిగతా 2లో..



## భాజపా అధికారంలో ఉన్నంతకాలం
# రిజర్వేషన్లు ఉంటాయ్

- కాంగ్రెస్ వస్తే కుంభకోణాలే
- రూ.12 లక్షల కోట్ల కుంభకోణం చేసిన కాంగ్రెస్
- దేశంలో కాంగ్రెస్ ఎన్నికల ఖర్చుకు.. తెలంగాణ నుంచి ఆర్ఆర్ ట్యాక్స్..
- లిక్కర్ స్కాంలో తిన్నది ఎంతో కేసీఆర్ చెప్పాలి
- మోడీ నేతృత్వంలో భారత్ నెంబర్ వన్
- అవినీతి మరకలేని మోదీ...
- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసను గెలిపించండి
- పెద్దపల్లి పార్లమెంటును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం
- భాజపా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మే 6: కేంద్రంలో భాజపా అధికారంలో ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లు రద్దు కావని జాతీయ బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా ప్రకటించారు. సోమవారం ఏర్పాటు చేసిన బిజెపి పెద్దపల్లి ప్రజాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు. రిజర్వేషన్ల రద్దు అని అన్నట్లుగా రేవంత్రెడ్డి ఫేక్ వీడియో తయారు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారు. అది మంచి పద్ధతి కాదని గుర్తుంచుకోవాలి. ఇప్పుడు ఢిల్లీ పోలీసులు వెంట పడుతున్నారని సీఎం అంటే ఎలా? ఫేక్ వీడియోలు తయారు చేస్తే పోలీసులే కదా వచ్చేది. రాష్ట్రంలో 12 లోక్సభ స్థానాల్లో భాజపాను గెలిపిస్తే తెలంగాణను నంబర్ 1 రాష్ట్రంగా చేస్తం అనే కాంగ్రెస్లాం అనే మాటలను నమ్మొద్దని కోరారు. కేంద్రంలో పదేళ్ల పాటు పూర్తి మిగతా 2లో..




## ఈవీఎంల కమిషనింగ్
# పకడ్బందీగా నిర్వహించాలి

- ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి..
- సింబల్ లోడింగ్ జాగ్రత్తగా చేయండి..
- అప్రమత్తంగా మాక్ పోలింగ్ నిర్వహించాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన



కరీంనగర్, మే 6, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల కమిషనింగ్ ను అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కరీంనగర్, చొప్పదండి నియోజక వర్గానికి సంబంధించి, అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలలో మానకొండూర్ నియోజక వర్గానికి చెందిన ఈవీఎంల కమిషనింగ్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల్లో సిబ్బంది నిర్వహిస్తున్న కమిషనింగ్, బ్యాలెట్ పత్రాల ఏర్పాటు, వీవీ ప్యాట్స్ ల్లో సింబల్ లోడింగ్ పై జిల్లా కలెక్టర్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీవీ ప్యాట్స్ ల్లో జాగ్రత్తగా సింబల్ లోడింగ్ మిగతా 2లో..

### ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై

## ఫిర్యాదు చేయాలి

మొదటిపేజీ తరువాయి..

సి – విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి–విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేష పూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనల పై లైవ్ ఫోటోలు, వీడియోలు సి – విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి–విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి–విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.

## ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా నిర్వహించాలి



మొదటిపేజీ తరువాయి..

చేయాలని సూచించారు. ఈవీఎంల కమిషనింగ్ పూర్తయిన తర్వాత ఒకటికి రెండు సార్లు మాక్ పోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఈవీఎంలు సరిగా పని చేస్తున్నాయో లేదో చూసుకోవాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 395 పోలింగ్ స్టేషన్లకు బ్యాలెట్ యూనిట్స్ 990, కంట్రోల్ యూనిట్స్ 493, వీవీ ప్యాట్స్ 553 రిజర్వ్ తో కలుపుకొని కేటాయించామని పేర్కొన్నారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గంలో 327 పోలీస్ స్టేషన్లకు 820 బ్యాలెట్ యూనిట్స్, 408 కంట్రోల్ యూనిట్స్, 457 వీవీ ప్యాట్స్ రిజర్వుతో కలుపుకొని కేటాయించామని తెలిపారు. అలాగే మానకొండూర్ నియోజకవర్గంలో 316 పోలింగ్ స్టేషన్లకు బ్యాలెట్ యూనిట్లు 794, కంట్రోల్ యూనిట్లు 395, వీవీ ప్యాట్స్ 442 రిజర్వ్ తో కలుపుకొని అలాట్ చేశామని వెల్లడించారు. ఈ మూడు నియోజకవర్గాలకు సంబంధించి న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను సిబ్బంది చేపట్టారని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా పకడ్బందీగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కమిషనర్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల్లో భద్రపరుస్తారని చెప్పారు. పోలింగ్ ఒక రోజు ముందు వీటన్నింటినీ పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈవీఎం, వీవీ ప్యాట్స్ ల్లో కమిషనింగ్, సింబల్ లోడింగ్, బ్యాలెట్ పత్రాల ఏర్పాటును జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్లు కనకయ్య, రమేశ్, రాజేశ్, నరేందర్, రాజకుమార్, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అధికారంలో ఉన్నంతకాలం రిజర్వేషన్లు ఉంటాయ్

మొదటిపేజీ తరువాయి..

మెజార్టీతో ప్రధానిగా ఉన్న మోదీ.. ఆ ఆధిక్యంతో ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు చేయటానికి, రామమందిరం నిర్మాణానికి, పీఎఫ్ఎస్ఐ వంటి సంస్థలు లేకుండా చేయటానికి వాడారే కాని రిజర్వేషన్లను రద్దు చేయటానికి కాదని గుర్తుంచుకోవాలన్నారు.

**భాజపాను గెలిపించి కాంగ్రెస్**
**ఏటీఎంలో డబ్బు లేకుండా చేద్దాం**

తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుంది. దేశంలో జీఎస్టీ అమల్లో ఉందని ఇక్కడ రాహుల్గాంధీ, రేవంత్ ట్యాక్స్ (ఆర్ఆర్ ట్యాక్స్) వసూలు చేస్తున్నారు. ఆర్ఆర్ ట్యాక్స్ రూపంలో తెలంగాణ నుంచి రూ.కోట్లు ఢిల్లీకి తరలిపోతున్నాయి. తెలంగాణను ఏటీఎంగా మార్చుకుని కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎన్నికల్లో పోరాడుతోంది. భాజపాను గెలిపించి కాంగ్రెస్
ఏటీఎంలో డబ్బులేకుండా చేద్దాం.

అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఖర్గే, సోనియా, రాహుల్కు ఆహ్వానాలు అందాయి. కానీ వాళ్లు ఓ వర్గం ఓటు బ్యాంకుకు భయపడి రాలేదు. ఈ ఎన్నికలు మోదీని మరోసారి ప్రధానిని చేసేవి. భాజపా అభ్యర్థులకు కమలం గుర్తుపై వేసే ఓటు నేరుగా మోదీని ప్రధానిని చేస్తుంది. భాజపాకు 400 సీట్లు రావాలి. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల ఎన్నికల్లో 100 సీట్లకు పైగా వస్తాయి.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ నంబర్ వన్ అవుతుందని అన్నారు. ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు. పెద్దపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. గతంలో మొబైల్లు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లమని గుర్తుచేశారు. ప్రస్తుతం మేడిన్ ఇండియా ఫోన్లు వాడుతున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉందని చెప్పారు. దేశంలో 56 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించినట్లు నడ్డా వివరించారు. 52 వేల కిలోమీటర్ల మేర రైల్వే విద్యుదీకరణ చేసినట్లు తెలిపారు.

దేశంలో విమానాశ్రయాల సంఖ్య 148కి పెంచాం. లక్షలాది గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాం. 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్నాం. పేదలకు 4 కోట్ల ఇళ్లు కట్టించాం. మోదీ హయాంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. రాష్ట్రానికి వందే భారత్ రైలు సేవలు అందించాం. రెండు పడక గదుల ఇళ్ల పేరుతో కేసీఆర్ మోసగించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన 2 పడక గదుల ఇళ్లు మేం పూర్తి చేస్తాం. ప్రధానమంత్రి ఆవాస్ యోజనను కేసీఆర్ ఉపయోగించుకోలేదు.ఇప్పుడు పీఎంఏవై పథకాన్ని రేవంత్రెడ్డి కూడా ఉపయోగించుకోవట్లేదు" అని జేపీ నడ్డా విమర్శించారు.

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్కు 57 సీ ట్లు కూడా రావు. 23 ఏళ్లు సీఎంగా, పదేళ్లు ప్రధానిగా పనిచేసి 25 పైసల అవినీతి మరకలేని ప్రధాని నరేంద్రమోదీకి, రూ.12 లక్షల కోట్ల కుంభకోణం చేసిన కాంగ్రెస్కు మధ్య పోటీ అని ప్రజలు గుర్తించాలి. ఎన్నికల్లో ఒకవైపు ఆగర్భశ్రీమంతుడైన రాహుల్ గాంధీ.. మరోవైపు చాయ్వాలా మోదీ ఉన్నారు. పేదలకు న్యాయం చేసే మోదీ కావాలో.. రాహుల్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి. ప్రధాని దీపావళి రోజున సరిహద్దుల్లో సైనికులతో గడుపుతారు... కానీ ఉష్ణోగ్రతలు పెరిగితే రాహుల్గాంధీ మాత్రం బ్యాంకాక్, థాయ్లాండ్ యాత్రలకు వెళ్తారు. ఇందిరాగాంధీ, రాజీవ్, సోనియా, రాహుల్గాంధీ.. ఇలా నాలుగు తరాలు పేదరిక నిర్మూలనకు గరీబ్రీ హఠావో నినాదం ఇవ్వడం తప్ప ఏమీ చేయలేదు

.తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి ఎంత అందాయో చెప్పాలని మాజీ సీఎం కేసీఆర్ లెక్కలు అడుగుతున్నారు. ఆ లెక్కలు ఇస్తాం కానీ లిక్కర్ స్కాంలో మీరు తిన్నది ఎంతో చెప్పాలి. తెలంగాణ ప్రజలు అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో కొత్తగా 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు, రీజినల్ రింగ్ రోడ్, ఎంఎంటీఎస్ రెండో దశ, ఆరువేల కోట్ల పీఎంజీఎస్ రోడ్లు, రూ.26 వేల కోట్లతో రైల్వేల అభివృద్ధి, రూ. వెయ్యి కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ, చర్లపల్లి కొత్త రైల్వే టర్మినల్ పనులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో పసుపు రైతులకు మంచి ధర లభించేలా నిజామాబాద్లో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు సహా అనేక అభివృద్ధి పనులు చేస్తోంది. అన్నీ అనుకూలంగా ఉంటే మూతపడిన నిజాం చక్కెర కర్మాగారాన్ని తెరిచి రైతులకు మేలు చేయడంతో పాటు సహకార విధానంలోనిర్వహిస్తాం. మోదీ సారథ్యంలోని భారత్ మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది" అని నడ్డా అన్నారు.

గత 40 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాకా వెంకటస్వామి కుటుంబ పాలన సాగిస్తూ పెద్దపల్లి పార్లమెంట్ ను ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాసును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నడ్డా విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి పార్లమెంటును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, పెద్దపల్లి పార్లమెంట్ సిట్టింగ్ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, భాజపా నాయకులు ఎస్ కుమార్, సునీల్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, దుర్గం అశోక్, కొయ్యాల ఏమాజి, కందుల సంధ్యారాణి, గోమాసే గీతా, బిజెపి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బండి పాద యాత్ర దేశానికి ఆదర్శం

**ఆయన స్ఫూర్తితోనే తమిళనాట పాదయాత్ర**
**ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై**
**60 శాతం ఓట్లతో సంజయ్‌ను గెలిపించాలని పిలుపు**
**జమ్మికుంటలో ఘనంగా యువసమ్మేళనం**
**పార్టీని బలోపేతం చేసేందుకు సంజయ్‌కు జాతీయ పదవి**

జమ్మికుంట, మే6(ప్రజా జ్యోతి): భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనస్సు లో బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక స్థానం ఉందని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ ఆఫీసర్ అన్నామలై అన్నారు. దక్షిణ భారత దేశంలో బీజేపీని బలోపేతం చేసేందుకు బండి సంజయ్‌కు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారని చెప్పారు. సోమవారం హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనానికి బండి సంజయ్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాపరామక్రిష్ణ తదితరులు హాజరైన ఈ సమావేశంలో అన్నామలై ప్రసంగించారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి లాఠీలు, కేసులకు భయపడకుండా జైలుకు వెళ్లిన చరిత్ర సంజయ్ కే సొంతమన్నారు.బండి సంజయ్ చేసిన పోరాటాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు...సంజయ్ పాదయాత్ర స్ఫూర్తితోనే తమిళనాడులో తాను పాదయాత్ర చేపట్టినట్టు చెప్పారు. బండి సంజయ్ గెలిస్తే సామాన్యుడు గెలిచినట్లేనన్నారు. మొత్తం పోలైన ఓట్లలో 60 శాతం ఓట్లు బండి సంజయ్ కే పడేలా ఇంటింటికీ తిరిగి గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు...అన్నామలై ప్రసంగిస్తున్నంత సేపు చప్పట్లు, ఈలలతో యువత కేరింతలు కొట్టారు... ముఖ్యంగా బండి సంజయ్ పోరాటాలను, పార్టీ బలోపేతానికి చేసిన సేవలను, పాదయాత్ర చేసిన తీరును వివరిస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా విన్నారు...అందమైన తెలుగు భాషను మాట్లాడలేకపోతున్నందుకు తనను అందరూ క్షమించాలని అన్నామలై కోరారు. బండి సంజయ్ దమ్మున్న నాయకుడు అని కొనియాడారు. ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతున్నాడని, పోరాట యోధుడు బండి సంజయ్ అని పేర్కొన్నారు. బండి తెలంగాణకే కాదు.. దక్షిణ భారతదేశానికి నాయకుడని చెప్పారు. బండి



సంజయ్ పాదయాత్ర స్ఫూర్తితోనే తాను తమిళనాడులో పాదయాత్ర చేసినట్టు వివరించారు. బీఆర్ఎస్ పై పోరాడినందుకు అనేకసార్లు అరెస్టయిన నాయకుడు బండి సంజయ్ అని చెప్పారు. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిందని వివరించారు. ఆయన దక్షిణ భారత దేశంలో పార్టీని బలోపేతం చేస్తారనే నమ్మకం ఉందని వెల్లడించారు.బండి సంజయ్ యూత్ ఐకాన్ అని, అందుకే బండి సంజయ్ కు చరిత్రాత్మక విజయాన్ని కరీంనగర్ ప్రజలు అందించబోతున్నారనే నమ్మకం ఉందని చెప్పారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో ఓట్లు దండుకుని గద్దె నెక్కాక వాటిని పూర్తిగా విస్మరించిందని స్పష్టం చేశారు. మహిళలకు రూ.2500లు ఇవ్వనేలేదని, రూ.4 వేల పెన్షన్ ఇవ్వనేలేదని, రూ.5 లక్షల విద్యార్థి భరోసా కార్డు ఇవ్వనేలేదని వివరించారు. గుజరాత్ తో తెలంగాణ పోటీ అంటున్న రేవంత్ రెడ్డి..గుజరాత్ లో సబర్మతి నదిని ఏ విధంగా ప్రక్షాళన చేశారో అదే విధంగా మూసీ నదిని ప్రక్షాళన ఎందుకు చేయలేదని అడిగారు. తమిళనాడులో పంట నష్టపోతే పరిహారం అందిస్తామని, మరి తెలంగాణలోఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కిసాన్ సమ్మాన్ నిధిని యూజ్ లెస్ స్కీంగా కేసీఆర్ తీసిపారేశారు...కానీ రైతులకు మాత్రం మెరుగైన సాయం ఎందుకు చేయలేకపోయారు? అని ప్రశ్నించారు..బండి సంజయ్ అన్న నాయకత్వంలో పోరాటాలే కాదు.. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు కూడా తీసుకొచ్చి అభివృద్ధి చేశాడని చెప్పారు. ఈ దేశంలో రైతుల, యువత, మహిళల, విద్యార్థుల వ్యతిరేకి ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. కరీంనగర్ లో 47 సెం.మీల వేడి ఉందని, అసలే కరీంనగర్ లో ఎండ వేడి, బండి సంజయ్ పోరాటంతో హీట్ డబులైందని అభివర్ణించారు.ఇకపై మీరంతా ఒక్కొక్క యువ మోర్చా నాయకుడు..100 మంది బీజేపీయేతర ఇండ్లకు వెళ్లాలని, వారిని ఒప్పించాలని కోరారు. సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రకు తాను రెండుసార్లు వచ్చానని గుర్తు చేసుకున్నారు. విపరీతమైన ఎండలో, చెమట చిందుస్తూ చిరునవ్వు నవ్వుతూ తనవద్దకు పోటీలు పడుతూ వస్తున్న వాళ్లకు సెల్ఫీలిస్తూ ప్రజా సమస్యలపై బండి 'ప్రజా సంగ్రామయాత్రం' చేశారని వివరించారు. బండి సంజయ్ కు 60 శాతం ఓట్లు రావాలని, మిగిలిన పార్టీలకు 40 శాతం పార్టీలు పడాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడితే బండిని అరెస్టులు చేశారని, జైలుకు వెళ్లారని, ఫోన్ ట్యాపింగ్ తో కుటుంబాన్ని ఇబ్బంది పడ్డారని వెల్లడించారు. మోడీ కోసం 5 రోజులు కష్టపడండి... మోడీమీకోసం 5 ఏళ్లు కష్టపడి సేవ చేస్తారని చెప్పారు...పాదయాత్ర చేస్తూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్న నాయకుడు అన్నామలై బండి సంజయ్ మాట్లాడుతూ అత్యున్నతమైన ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి బీజేపీలో చేరి ప్రజాసమస్యలపై యుద్ధం చేస్తున్న నేత అన్నామలై తమిళనాడు, దేశ సింగమలై అని అన్నారు. నిరంతరం పాదయాత్ర చేస్తూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్న నాయకుడు అన్నామలై అని చెప్పారు. తమిళనాడులో బీజేపీ శక్తిమంతంగా తయారు కావడంలో అన్నామలై కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గాడిద గుడ్డు గుర్తు పట్టుకుని తిరుగుతున్నారని, కాబట్టి కాంగ్రెస్ కు ఓటేయాలనుకునే వాళ్లు బ్యాలెట్ లో గాడిద గుడ్డు గుర్తు ఉంటేనే ఓటేయాలని అన్నారు. మోడీపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ నాయకులను చూసి జనం నవ్వుకుంటున్నారని చెప్పారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా కాంగ్రెస్ గ్రాఫ్ పెరగడం లేదని స్పష్టం చేశారు. కరీంనగర్ లో ఆ పార్టీ 3వ స్థానంలో ఉందని వెల్లడించారు. కరీంనగర్ లో బీజేపీ గెలవాలని, దేశంలో మళ్లీ మోదీ ప్రధాని కావాలని చెప్పారు. ఈ దేశం రక్షించబడాలంటే ఏకైక నాయకుడు మోడీ మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కెప్టెన్ లేరని, వారు పేదల గురించి ఆలోచించడం లేదని స్పష్టం చేశారు.



## పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుక బోయినపల్లి వినోద్ కుమార్

ప్రజాజ్యోతి,శంకరపట్నం: బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం బిఆర్ఎస్ కార్యకర్తలు మజ్జిగ ప్యాకెట్లు ఓటర్లకు ఇస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం సోమవారం మండల పరిధిలోని ఇప్పల పల్లెలో ఉపాధి కూలీలు వడ్లు కొనుగోలు కేంద్రాలలో రైతులకు అమాలీలకు బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఓటర్లకు మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు బ్యాలెట్ నంబర్ 3 వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు మండల అధ్యక్షుడు గంట మైపాల్ సీనియర్ నాయకుడు సతీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాడుగానంబి ఆచార్య తిరునక్షత్ర మహోత్సవ ఆహ్వాన కరపత్రం విడుదల



మెట్ పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లిలో సోమవారం శ్రీ వాడుగానంబి ఆచార్య తిరునక్షత్ర మహోత్సవ ఆహ్వాన పత్రిక కరపత్రం విడుదల చేయడం జరిగింది. జగద్గురు రామానుజాచార్యుల అత్యుత్త ప్రియమైన శిష్యునిగా ఉన్న వడుగనాంబి ఆచార్యుల పరంపరంలో ఉన్నటువంటి మనందరికీ జీవనం ధాన్యం అయినటువంటి వాడిగానాంబి చిరునక్షత్రమును 7 ఏడవ తేదీన మంగళవారం 10 గంటలకు మెట్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుపుకొనుటకు శ్రీమాన్ కుమారంసీతారామాచార్యులు సగోస్తి చేయడానికి వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి పట్టణ గ్రామీణ ప్రజలందరూ రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల కృష్ణమాచారి, శ్రీపాద రంగయ్య, బట్టల నరసింహ చారి, గన్నారపు నరసింహ చారి, నాంపల్లి శ్రీనివాస్, నిర్మల శ్రీనివాస్ సీతారామ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం

మెట్ పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు రెండవ రోజు 15 వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డికి మద్దతుగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటి, ఇంటి కి వెల్లి కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ఇస్తూ చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచారం చేయడం నిర్వహించారు.ఈ కార్యక్రములో 15 వార్డు కౌన్సిలర్ పిప్పర లలిత రాజేష్,15 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు పోతు సత్యనారాయణ, వన్నెల శేషు కుమార్, మ్యాన సతీష్,పుల్లరాజగౌడ్,తుమ్మన పెళ్ళి రాజు, బండి నాగరాజు,మై లారం లక్ష్మణ్ పుల్ల సత్తమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలి

**బైరి వెంకటేశంను చైర్మన్ గా నియమించాలి**
**ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీమేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం ను నియమించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణు మాట్లాడుతూ...గత పది సంవత్సరాలకు పైగా దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఉపకులాల హక్కుల



కోసం మరియు వారి అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఉండాలని అన్ని ఉపకులాలను ఏకంచేసి అనేక ఉద్యమ పోరాటాలు చేసిన ఫలితంగానే నేడు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అందులో భాగంగానే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి మద్దతునిచ్చి కాంగ్రెస్ గెలుపులో భాగస్వామ్యమైందన్నారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి బైరి వెంకటేశం గారిని చైర్మన్ గా నియమించే విషయం పై వెంటనే స్పష్టత నివ్వాలన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూ ఉపకులాల సమస్యలపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుర్తి రాజేష్ సమగర, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఔషాదం రవీందర్ గోసంగి, ఉపాధ్యక్షులు తల్వరే పరమేశ్వర్ మాంగ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ తోనే సాధ్యం

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్, మే 6 (ప్రజా జ్యోతి): రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు సోమవారం సుల్తానాబాద్ మండలం లోని అల్లిపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అదే విధంగా వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం అంటూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం. ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించడం తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదనీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం మరియు రోజువారి కూలీ 400కు



పెంచుతాం అంటూ ఈ నేల 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

**కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవంగానే ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలకు పెంపు**
**ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ముత్తారం మే ,06 (ప్రజా జ్యోతి) మండలంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. అడవి శ్రీరాంపూర్ లో ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడారు ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగింది అని తెలిపారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుంది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం. ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ. అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి.మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు.



ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య. ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా. ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్. మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు. బుచ్చం రావు, లక్కం ప్రభాకర్. గట్టు సదయ్య. మూగ రవీందర్. బైరి రాజు. అశోక్ చారి. తుమ్మల సదయ్య. నాంసాని సదయ్య. కలవేన సదయ్య. మారుపాక మధుకర్. ఎగోలపు వెంకన్న. అల్లంల రవి. యూత్ నాయకులు. వీరగోని అంజి. సాదస్వామి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రత తీవ్రత వలన నిర్మానుషంగా మారిన ముత్తారం ప్రధాన రహదారి

**ఉదయం 9 గంటల నుండి భానుడి ప్రతాపం అధిక ఉష్ణోగ్రత వలన వడదెబ్బ తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

ముత్తారం మే ,06 (ప్రజా జ్యోతి) మండలంలో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో భానుడి ప్రతాపం తో ఉష్ణోగ్రత తీవ్రత వలన జనం రోడ్లపైకి రావడానికి జంకుతున్నారు వాహనదారులు సైతం రోడ్డుపైకి కూడా రావడం లేదు నిర్మానుషంగా మారిన కేసనపల్లి ముత్తారం ఓడేడు ప్రధాన రహదారి కరోన ఉన్న టైంలో ఏ విధంగా ఉన్నదో అట్లాగే ఇప్పుడు కూడా అలానే ఉంటుందని ప్రజలు అంటున్నారు. కరోనా టైం గుర్తు చేసుకుంటూ రోడ్లపైకి రావడానికి ఆంక్షలు ఉన్నటు వంటి మాదిరిగా ఇప్పుడు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నాయి రోడ్లపై ఏ ఒక్క మనిషి కూడా కనబడడం లేదు పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో భానుడు ప్రతాపం తీవ్రముగా చూపిస్తున్నాడు. ఈ ఏడాది రాష్ట్రంలో తొలిసారిగా ఉష్ణోగ్రతలు నిన్న 46 డిగ్రీలు దాటాయి. అత్యధికంగా రామగుండం 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది మరోవైపు ఇవాళ, రేపు ఎండ తీవ్రత కొనసాగుతుందని, వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ తెలపడంతో మండల ప్రజలు అప్రమత్తమై ఉన్నట్లు కనిపిస్తుంది అలాగే వడదెబ్బకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రత వలన అత్యవసరమైతే గాని బయటికి రావద్దని వైద్యులు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే 13 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన విషయం తెలిసిందే.






## ఓసిపి5 ఎదుట ఏఐటియుసి ఆందోళన

గోదావరిఖని, మే 6 (ప్రజా జ్యోతి) సింగరేణి ఆర్జీ వన్ ఓసిపి-5 , 11ఏ మైన్ సైట్ ఆఫీస్ లలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులను యధావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. నిరసనగా సోమవారం ఓసిపి 5 ముందు ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా యూనియన్ ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఏ.గౌస్ మాట్లాడుతూ సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జీడికే ఓసిపి 5 మరియు 11 ఏ మైన్ సైట్ ఆఫీస్ లలో హౌస్ కీపింగ్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారని,కాంట్రాక్టర్ కాలపరిమితి ఎప్రిల్ 26 న ముగిసిందని, వారు కొత్త కాంట్రాక్టర్ వచ్చే వరకు మస్టర్ లేకుండా పది రోజులుగా విధులు నిర్వహిస్తున్నారని,కొత్త కాంట్రాక్టర్ వీరిని కాకుండా కొత్త వారిని తీసుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయం పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కొత్త కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ తీసుకొని పాత కార్మికులతో పనులు నిర్వహించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏఐటియుసి ఆద్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి టీజీవన్ రెడ్డికి మద్దతుగా రబ్బానిపుర వాసుల ప్రచారం



మెట్ పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలో సోమవారం రబ్బనిపుర వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు షాకీర్ ఆధ్వర్యంలో వాడవాడలో తిరుగుతూ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక ఆరిగారెంటీల్లో కొన్ని కొన్ని గ్యారెంటీలను నెరవేర్చారని తెలిపారు. ఈ ఎంపీ ఎన్నికల తర్వాత మరిన్ని గ్యారెంటీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే టి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించినట్లయితే అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రబ్బనిపుర వాడు మహిళలు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన మల్యాల

**ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది**
**నిందితులను కఠినంగా శిక్షించాలి**

మల్యాల, మే 6 (ప్రజా జ్యోతి) కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై దాడి ఘటనను నిరసిస్తూ మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో సోమవారం ఆస్పత్రి సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఆసుపత్రి సిబ్బందిపై డీజిల్ పోసి కాల్చి చంపేందుకు ప్రయత్నించినందుకు నిందితులందరినీ వెంటనే అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ చట్టం కింద కేసు నమోదు చేయాలిని డిమాండ్ చేశారు.



# పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

**రైతు, కూలీల సంక్షేమం కోసం కృషి చేస్తాం**
**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, మే 6 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ సోమవారం పాలకుర్తి, బసంత నగర్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలను,గ్రామాల ప్రజలను కలిశారు. ఈ నెల13న జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పత్తిపాక రిజర్వాయర్, కుక్కలాగూడూర్ బండలవాగు కోసం రూ.350కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.గతంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.ఆగస్టు 15న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.వర్షాకాలం పంట నుండి రైతులకు రూ.500 బోనస్ చెల్లిస్తామని,స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని,తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో రూ.లక్ష వేస్తామని,ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించారని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తామని,రోజువారి కూలీ రూ.400లకు పెంచుతామని రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.ఈ నెల13న జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అగ్నికి అవుతయిన ఈతవనం

**ఈత వనాన్ని పరిశీలించిన**
**గీతా కార్మిక నాయకులు**
**గౌడ కులస్తులకు సకాలంలో నష్టపరిహారం**
**అందించే విధంగా కృషి చేస్తాం**
**గీత కార్మిక గౌరవ అధ్యక్షుడు పూదరి నర్సాగౌడ్,**
**తెలంగాణ రాష్ట్ర గౌడ కులస్తుల**
**కన్వీనర్ చర్లపల్లి ఆనంద్ గౌడ్**



మెట్ పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం జగన్ సాగర్ గ్రామంలో గత మూడు రోజుల కిందట ఈతవనాలు అగ్నికి ఆవుతాయి. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మెట్ పల్లి గీత కార్మిక గౌరవ అధ్యక్షుడు పూదరి నర్సా గౌడ్, రాష్ట్రగౌడ గీత కార్మిక కన్వీనర్ న్యాయవాది చెర్లపల్లి ఆనంద్ గౌడ్ లు సోమవారం ఈత వనాన్ని పలు విధాలుగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రభుత్వం తరపున గౌడ కులస్తులకు ఇబ్బంది కలగకుండా తగిన న్యాయం చేకూర్చేలా నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తామని గౌడ కులస్తులకు భరోసా ఇచ్చారు. గ్రామంలో రెండు వేరు వేరు చోట్ల ఈతవనాలు దగ్ధం కాగా సుమారు 7000 చెట్ల వరకు దగ్ధమైనట్లు సమాచారం. అన్ని విధాలుగా నష్టపరిహారం ప్రభుత్వం నుంచి అందించే విధంగా అధికారులు కూడా బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈతవనం పూర్తిగా దగ్ధం కావడంతో గౌడ కులస్తులు రోడ్డులో పడ్డారని వారి ఆవేదనలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులను ఇరువురు ఓదార్చారు. తమ వంతు బాధ్యతగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా గౌడ్ అన్నలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్ మాజీ సర్పంచ్ వెంగంటి లక్ష్మణ్ గౌడ్, బావు రాజేందర్ గౌడ్, బావు శంకర్ గౌడ్, పుల్ల కిషన్ గౌడ్, జగ్గాసాగర్ గౌడ కులస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పూజారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



**పాల్గొన్న చెన్నూరు**
**ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి**

మెట్ పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజా జ్యోతి) : రాష్ట్ర గ్రామ దేవతల పూజారులు గ్రామానికి చేస్తున్న సేవలు మరువలేవని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని వెంకటరెడ్డి గార్డెన్లో గ్రామ పూజారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి గ్రామ దేవతల పూజారులు చేస్తున్న సేవలను గురించి ఆయన కొనియాడారు. ఎన్నికలు కాగానే గ్రామానికి చేస్తున్న గ్రామ దేవత పూజారుల సమస్యలనుపరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ధూప దీప, నైవేద్య వేతనాలు అందేలా కృషి చేస్తామన్నారు. పంబాల, దేవతా పోతురాజుల , బైండ్ల, కోలుపుల, అసాది ఐక్య సంఘం ఆత్మీయ సమావేశంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి . ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆత్మీయ సమ్మేళనంలో గ్రామ దేవత పూజారులను ప్రభుత్వము, గ్రామ పూజారులుగా గుర్తించి వారికి దీప దూప నైవేద్యం ఆలయ వేతనం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అన్ని జిల్లాలలో కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని, వీరి ఉప కులాలలో కొందరికి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఉప కులాలు ఎవరికి రావో వారికి ఎస్సీ సర్టిఫికెట్ వచ్చేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అదే విధంగా వారి గౌరవ వేతనం కమ్యూనిటీ హాల్లో ఇతర సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ ఎన్నికలు అయిన తర్వాత సీఎం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని అన్నారు,ఇప్పుడు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం వీరి సమస్య సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తామని.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అన్ని గ్యారెంటీల హామీలు నెరవేర్చారని, మన ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి చాలా మంచివారని, మన ప్రాంతం పట్ల పట్టు ఉన్న రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి కాబట్టి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర గ్రామ దేవతల పూజారుల సంక్షేమ సంఘం వారి ఆత్మీయ సమ్మేళనంలో వారి సమస్యలు ఎన్నికలు కాగానే పరిష్కరిస్తామని గ్రామానికి మీరు చేస్తున్న సేవలు మరువలేమని దీప దూప నైవేద్య వేతనాలు మీకు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మీ కుల సర్టిఫికెట్లు, కమ్యూనిటీ హాల్ నిధుల మంజూరుకు అన్ని విధాలకృషిచేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను ఎంపీగా గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గం అలాగే జిల్లా అభివృద్ధి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగారావు రాష్ట్ర గ్రామ దేవతల పూజారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జంగా గంగాధర్,కొమిరెడ్డి కరం, కల్వకుంట్ల సుజిత్ రావు, కొమిరెడ్డి విజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వెంకటి, గంట వెంకటేష్గంటఅయోధ్య ,జంగా గంగస్వామి ,గౌరీలక్ష్మణ్ ,శివనందం, సతీష్ భవాని, బద్దం గంగాధర్, ఉపేందర్ ,అంబాలి గంగాధర్, జలంధర్, పురుషోత్తం, నవీన్, ప్రకాష్ ,మురళి,లక్ష్మీనారాయణ మనోహర్ షాకీర్, జెట్టి లక్ష్మణ్, సంఘ సభ్యులు కుల బాంధవులు పాల్గొన్నారు



## కెసిఆర్ ను కలిసిన మండల అధ్యక్షుడు శ్రీనివాస్



మల్యాల, మే 6 (ప్రజా జ్యోతి) మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావును మల్యాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.పార్లమెంట్ ఎన్నికల లో ప్రచారంలో భాగంగా జగిత్యాలకు వచ్చిన కెసిఆర్ ఎమ్మెల్సీ రమణ నివాసంలో జిల్లా ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.

## ప్రాంతీయ దవాఖాన సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన



వేములవాడ, మే 6, (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ప్రభుత్వ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందిపై కొంతమంది విధులకు ఆటంకం కలిగించి వైద్యులపై దాడి చేసినందుకు నిరసనగా సోమవారం వేములవాడ ప్రాంతీయ దావాఖానాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులపై సజీవ దహనానికి ప్రయత్నం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్ ఇండెంట్ ఆర్ మహేష్ రావు, డాక్టర్లు తిరుపతి, సంతోష్ చారి, అనిల్ కుమార్, సుభాషిని, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## పలువురికి 20వేల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 6: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డం భూమయ్య ఇటీవల మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ కోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి సంతాపం వెలబుచ్చా రూ ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలను అందజేశారు ఆవు నూరి ప్రవీణ్ క్యాన్సర్ వ్యాధి బాధితుడి తల్లిదండ్రులు ఆవు నూరి రాజేశ్వరి ఆవు నూరి రమేష్ లకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వీణ సదయ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్బని రాజమల్లు సన్నాయి తెంకం శివరామకృష్ణ ఇనగంటి రవి తాండ్ర సురేష్ ఆషాడపు సురేష్ తాండ్ర గోవర్ధన్ రాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ బండి సంజయ్ పై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు

కరీంనగర్, మే 6, (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై కాంగ్రెస్ సీనియర్ నేత మల్యాల సుజిత్ కుమార్ సోమవారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కుమార్ పదే పదే విద్వేష పూరిత ప్రసంగాలను చేస్తూ, బహిరంగంగా ప్రజలను రెచ్చగొడుతూ, తన ప్రసంగాలలో హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిని నా రాముడు అని, తనకు చెందిన వాడిగా ఆ రాముని పేరుని ఎన్నికల ప్రచారంలో వాడుకుంటున్నాడన్నారు. అంతేకాకుండా ఏ రోజు కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ లేదా రాష్ట్ర జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాముడిని అవమానించని సందర్భాల్లో కూడా తన ప్రత్యర్థి పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాముడిని అవమానిస్తున్నారంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ ఎన్నికల్లో లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. ఇటీవల మే 5న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని గంగాధర మండలంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ప్రచారంలో కూడా ఈ వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మద్దతుగా నిలుస్తుందని, భారత రాజ్యాంగం ప్రకారం అల్పసంఖ్యాక వర్గాల వారికి ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల జి.హెచ్.యం.సి. ఎన్నికల్లో హిందువులు గెలవాల్సిన 30 స్థానాల్లో ఇతరులు కార్పొరేటర్లుగా గెలిచారని, దీనిని హిందూ సమాజం గుర్తించి తనకు ఓటు వేయాలని మతవిద్వేషాలను రెచ్చగొడుతూ, మతపరంగా ఓట్లు అడుగుతూ రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రచారాన్ని సాగిస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాల్లో, అన్ని మండలాల్లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సమాజంలో అశాంతిని సృష్టించే ప్రయత్నం చేస్తున్నటువంటి బండి సంజయ్ కుమార్ ని ఎన్నికల ప్రచారానికి పూర్తిగా దూరంగా ఉంచవలసిందిగా కోరారు. బండి సంజయ్ కుమార్ అనే సదరు వ్యక్తి గతంలో కూడా రాముడిని వాడుకుంటూ, ఎన్నికల ప్రచారాలు చేస్తున్నారన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజల మధ్యన హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులైన పొన్నం



ప్రభాకర్ పై బహిరంగంగా వ్యాఖ్యలు చేసి, పొన్నం ప్రభాకర్ కి, అలాగే పొన్నం ప్రభాకర్ తల్లికి, పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులకి మనస్థాపానికి గురైయ్యేలా బాధ పెట్టడం జరిగిందన్నారు. ఇలాంటి విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నటువంటి బండి సంజయ్ పై తక్షణమే చర్యలు చేపట్టవలసిందిగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఓటర్ గా విన్నవించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఛైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రజా సంబంధాల అధికారి దొంతి గోపి ఉన్నారు.

# రేపు మెట్ పల్లికి ప్రొఫెసర్ కోదండరాం రాక

**రేపటి కోదండరాం సదస్సును విజయవంతం చేయండి**
**టీజేయస్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ల పిలుపు**

మెట్ పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రో. కోదండరాం ఈనెల 8 బుధవారం రోజున మెట్ పల్లిలో పర్యటించనున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి లు తెలిపారు. సోమవారం మెట్ పల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నిజా



మాబాద్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక మనోహర్ గార్డెన్ – మెట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు కోసం బుధవారం నిర్వహించే ఈ సదస్సులో కోదండరాం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో కూడా టీజేయస్ మద్దతుతో బీఆరెస్ సర్కార్ ని ఎలా పారదోలమో, అలాగే నేటి లోకసభ ఎన్నికల్లో కూడా బిజెపి ని పారదోలాడానికి టీజేయస్ పార్టీ కృషి చేస్తుందని గుర్తు చేశారు. కావున ప్రొఫెసర్ కోదండరామ్ పాల్గొననున్న రేపటి మెట్ పల్లి సదస్సులో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆయన పర్యటనని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు అల్లంకి శ్రీనివాస్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు జిల్లపల్లి దిలీప్ కుమార్, నాయకులు కాట దశరథ్ రెడ్డి, మ్యాన సతీష్, కేషపాక తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓడిద్దాం, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మద్దతుగా విద్యార్థీ, ప్రజా సంఘాల ప్రచారం**

వేములవాడ, మే 6, (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలోని విద్యార్థీ , ప్రజా సంఘాల నాయకులు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బాణోత్ నరేష్ నాయక్, బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లడుతూ వేల అమిలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశానికి చేసింది ఏమి లేదని అన్నారు. ఇచ్చిన ఒక్క అమీ నెరవేర్చ కుండా ఏటా 2కోట్ల ఇస్తా అని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరోధ్యగులని మోసం చేసింది అని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్త అని, రైతు వ్యతిరేకా చట్టాలు తెచ్చి, తిరగబడ్డ రైతులను కాల్చి చంపించింది అని, నిత్యావసర వస్తువుల ధరలతో పాటు వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సమన్యుల నడ్డి విరించిందని తెలిపారు. దేశ సంపద మొత్తని అధని, అంబానీలకు అమ్ముతూ, దేశాన్ని అధోగతి చేస్తుంది అని విమర్శించారు. చేసిన అభివృద్ధి లేక చెప్పు కొవానటానికి ఏమి లేక,



దేవుళ్ళలు అడ్డు పొట్టుకొని బిచ్చ మొత్తుకునట్టు, రాముని పేరూ చెప్పి ఓట్లు అడుక్కుంటున్నారని అన్నారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని, రిజర్వేషన్లు తీసేస్తం అని బహిరంగానే చెప్పుకుంటున్నారని అన్నారు. అల అయితే దేశంలో ప్రజాస్వామ్యం ఖుని అయ్యి, స్వేచ్ఛ సమానత్వం లేక అడుగే దిక్కు లేకుండా పోయి దేశాన్ని మొత్తం నాశనం చేసి, దేశాన్ని కూడా ప్రవేట్ వ్యక్తులకు అమ్మేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనార్టీలు మేల్కోవాలిసిన అవసరం ఉందని సూచించారు. బీజేపి గద్దె దించాలి అంటే కాంగ్రెస్ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ రావుని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా అస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ముస్కం జలంధర్, యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు దుప్పల శ్రీనాథ్ చిట్యాల రాజేష్, ఎన్ఎస్యుఐ నాయకులు జక్కుల రాజేష్, ప్రేమ్ సాగర్, అన్వర్, నితీష్,రవి, శిన్నన, జపర్, వేణు తదితర నాయకులు పొల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ అధిక మెజారిటీతో గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఏఆర్ అక్బర్**

కోరుట్ల టౌన్, మే 06 ( ప్రజాజ్యోతి)కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ,జువ్వాడి కృష్ణారావు ల నాయకత్వంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఏ ఆర్ అక్బర్ 2వార్డ్ ఇంచార్జీ అంజుమ్ ఫాతిమా, కోరుట్ల పట్టణంలో 2వార్డ్ లో భవని నగర్ ,అబ్దుల్ కలాం రోడ్ ,హాజీపురలో 139,140 బూత్ లో గల ఇంటింటికీ తిరిగి ఈ నెల 13 వ తారీఖు రోజున ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత గా భావించి నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి 7 నియోజక వర్గాల కంటే బారి మెజారిటీ ఇవ్వాలని జువ్వాడి నర్సింగ్ రావు జువ్వాడి కృష్ణ రావు ల నాయత్వంలో అభివృద్ధి పనులు చెపిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది కేద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే గ్యారంటీ కార్డ్ లో ఉన్న హామీలన్నీ నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి నిలబెట్టుకోవడం ఒక కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమని ఇంటింటికీ తిరిగి గ్యారంటీ కార్డ్స ఇచ్చి ప్రచారం చేస్తుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజలు గత ప్రభుత్వాలతో విసిగి పోయి ఉన్నారని జీవన్ రెడ్డి గారిని బారి మెజారిటీతో గెలిపీస్తున్నారని అన్నారు వారి వెంట 2 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అంజుమ్ ఫాతిమా అక్బర్,వార్డ్ యూత్ అద్యక్షులు అదిల్ వార్డ్ మహిళల సెల్ అధ్యక్షురాలు షిమా బేగం, మైనారిటీ సెల్ వార్డ్ అధ్యక్షులు షోయబ్ ఖాన్ ,కాంగ్రెస్ పార్టీ మహిళలకు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లో చేరిక

కొడిమ్యాల,మే 06,(ప్రజాజ్యోతి):మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు లింగాల అజయ్ సోమవారం రోజున 50 యువకులతో కలిసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసిన గుర్తింపు దక్కడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ మేనేని రాజనర్సింగరావు, స్థానిక నాయకులుగడ్డం జీవన్ రెడ్డి, మహేష్, జితేందర్ రెడ్డి, ప్రసాద్,అజయ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గెలుపే లక్ష్యం గా ప్రచారంలో దూసుకెళ్తున్న హస్తం

**మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్**

జమ్మికుంట,మే6 (ప్రజా జ్యోతి ):జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు దీనిలో భాగంగా గ్రామంలోని పాలు షాపులను సందర్శించి కుల వృత్తులను గౌరవించే రకంగా సెలూన్ షాపులో కటింగ్ చేస్తూ ప్రచారం చేస్తూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదల కోసం 6 గ్యారంటీలు తీసుకువచ్చి సంక్షేమ పథకాలు అందిస్తూ బీదరికాన్ని పారద్రోలే లక్ష్యంతో పని చేస్తున్నారని, మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎగ్గెటి సదానందం, కస్తూరి రాములు, చెన్నవేన రమేష్,ఉప్పుల సాంబశివరెడ్డి,పల్లకొండ సమ్మయ్య, నాగపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం గా ప్రచారంలో దూసుకెళ్తున్న హస్తం

మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్



జమ్మికుంట,మే6 (ప్రజా జ్యోతి ):జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు దీనిలో భాగంగా గ్రామంలోని పాలు షాపులను సందర్శించి కుల వృత్తులను గౌరవించే రకంగా సెలూన్ షాపులో కటింగ్ చేస్తూ ప్రచారం చేస్తూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదల కోసం 6 గ్యారంటీలు తీసుకువచ్చి సంక్షేమ పథకాలు అందిస్తూ బీదరికాన్ని పారద్రోలే లక్ష్యంతో పని చేస్తున్నారని, మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎగ్గెటి సదానందం, కస్తూరి రాములు, చెన్నవేన రమేష్,ఉప్పుల సాంబశివరెడ్డి,పల్లకొండ సమ్మయ్య, నాగపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన కౌశిక్

**ప్రత్యర్థులకు దడ పుట్టించిన**
**గులాబీ ఆత్మీయ సమ్మేళనం**
**కౌశిక్ జోరుకు గులాబీ బాస్ కేసీఆర్ ఫిదా**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : హుజురాబాద్ యువ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సత్తా చాటారు. వీణవంక మండల కేంద్రంలో ఆదివారం జరిగిన, మాజీ ముఖ్యమంత్రి గులాబీ అధినేత కెసిఆర్ హాజరైన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనం పెద్ద ఎత్తున విజయవంతం చేసి ప్రత్యర్థి పార్టీలకు దడ పుట్టించారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కెసిఆర్ వీణవంకకు చేరుకోగా కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆత్మీయ సమ్మేళనానికి వేలాదిగా చీమలదండులా జనం తరలివచ్చారు. ప్రజల నుండి వచ్చిన స్పందన, కౌశిక్ రెడ్డి కి జనం, యూత్ లో ఉన్న ఫాలోయింగ్, కౌశిక్ జోరు చూసిన కెసిఆర్ ఇక్కడి అభిమానానికి ఫిదా అయిపోయారు. సభ అనంతరం జరిగిన ర్యాలీ హోరెత్తుతూ సాగింది. డప్పు చప్పుళ్ళు, నృత్యాలు, బోనాలు.. ఆటపాటలతో హోరెత్తించారు. కెసిఆర్ పర్యటన విజయవంతం చేయడం ద్వారా.. తన శక్తి సామర్థ్యాలను కౌశిక్ మరోసారి చాటారు. కెసిఆర్ స్వయంగా కౌశిక్ రెడ్డి ఇంట్లో రాత్రి బస చేసి.. కౌశిక్ కు మంచి భవిష్యత్తు ఉంటుందనే సంకేతాలను ఇచ్చారు. కెసిఆర్ టూర్ సక్సెస్ కావడానికి కౌశిక్ "వన్ మెన్ ఆర్మీ"లా.. "అతడే ఒక సైన్యం"లా పనిచేశారు. సభకు ఎక్కడ ఇబ్బందులు కాకుండా ఏర్పాటు చేశారు. వేసవి అయినందున మహిళలకు ఇబ్బంది పడకుండా కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. కెసిఆర్ పై పూల వర్షం కురిపిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

**కౌశిక్ పై ప్రశంసల జల్లు**

కౌశిక్ ఎంత పొడుగు ఉన్నాడో అంత పెద్దగా సభను నిర్వహించాడని కెసిఆర్ తన ప్రసంగంలో ప్రశంసించారు. ఆనాడు ఉప ఎన్నిక వస్తే.. గెల్లు శ్రీనివాస్ కు అవకాశం ఇచ్చాను. గెల్లు తెలంగాణ ఉద్యమంలో నాతో కలిసి బాగా పనిచేశాడు.. గెల్లు పై ఎన్నో కేసులు ఉన్నాయి.. గెల్లు బాగా పోరాడి ఉప ఎన్నికల మంచి ఓట్లు తెచ్చుకున్నాడు.. ఎన్నికల్లో గెలుపుకూటములు సహజం.. కానీ ప్రజలతో ఎప్పుడు మమేకమై పనిచేయాలి.. కౌశిక్ ఆనాడు టికెట్ అడిగాడు.. నీలాంటి వాళ్లకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. భవిష్యత్తు మీదే.. మీరు రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులు కావాలని చెప్పాను.. నా మాట విన్నాడు.. ఉప ఎన్నికల్లో టికెట్ ఇవ్వకున్నా పార్టీ కోసం పనిచేశాడు.. నేను ఇచ్చిన మాట ప్రకారం అతనికి ఎమ్మెల్సీ తో పాటు మండలి విప్ పదవి ఇచ్చాను.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించారు.. ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాడు.. అని కెసిఆర్ ఉద్వేగంగా చెప్పారు. అర్ధరాత్రి తాను వీణవంకకు వస్తే.. పెద్ద ఎత్తున ప్రజలు నాకు స్వాగతం చెప్పారు.. మంగళ హారతులు పట్టుకొని.. బొట్టు పెట్టారు.. ఇక్కడి మహిళలు పెట్టిన బొట్టు తుడుచుకోవడానికి.. ముఖం కడుక్కోవడానికి.. నాకు గంట సమయం పట్టింది.. మీకు నాపై ఎంతో అభిమానం ఉంది.. ఇప్పుడు నేను జగిత్యాలకు వెళ్లాలి.. నన్ను



మాత్రం ఆపొద్దు.. మరోసారి నేను వీణవంకకు వస్తాను.. ఇక్కడే 24 గంటలు ఉంటాను.. అప్పుడు మళ్లీ అందరిని కలుస్తాను.. అందరికీ ఫోటో దిగే అవకాశం ఇస్తాను.. అని కెసిఆర్ పేర్కొన్నారు. కౌశిక్ నాపై బాగా సాగిస్తాడు.. ఇక్కడికి రావాల్సిందేనని పట్టుపట్టాడు.. అని కౌశిక్ కుతనకు ఉన్న సాన్నిహిత్యాన్ని కెసిఆర్ తెలిపారు. తనకు కౌశిక్ కొడుకు లాంటివాడని కెసిఆర్ పేర్కొన్నప్పుడు ప్రజలు హర్షధ్వానాలు చేశారు. వేదిక పైకి కెసిఆర్ రావడంతో... కౌశిక్ వేదికపై ఈల వేస్తూ యువతలో ఉత్సాహం నింపారు. ఏది ఏమైనా వీణవంక లో జరిగిన కేసీఆర్ పర్యటన, గులాబీ పార్టీ ఆత్మీయ సభ విజయవంతం చేసిన యువ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. మరోసారి రాజకీయంగా తన ప్రాబల్యాన్ని చాటడంతో పాటు.. ప్రజల్లో తనకున్న క్రేజీని.. నమ్మకాన్ని.. విశ్వాసాన్ని.. మరోసారి ప్రదర్శించారు. గులాబీ సభ సక్సెస్ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# డైలాగులతో ఓట్ల రాజకీయం

**మహిళలతోనే కుటుంబానికి భరోసా**
**బడుగు, బలహీన ,వర్గాల అభ్యున్నతి కోసం**
**కాంగ్రెస్ పార్టీ కృషి**
**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి**
**వోడితల ప్రణవ్**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : డైలాగులతో ఓట్ల రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్న రాజకీయ నాయకులకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు మద్దతుగా వీణవంక మండలంలోని మామిడాల పల్లి ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కష్టపడితేనే దేవుడు ఫలితాన్ని అందిస్తాడని, దేవుడి ఫోటో పెట్టుకుని అక్షింతలు వచ్చాయా



అంటూ రాజకీయాలు చేయడం సరైనది కాదన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని, నాడు ఇందిరమ్మ రాజ్యం నుండి నేడు రేవంత్ రెడ్డి ప్రజా పాలన వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుందని, పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యవంతంగా ఉన్నతంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం భరోసాగా ఉంటుందని వెల్లడించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి సెంటిమెంట్ డ్రామాలు ప్లే చేసి గెలిచిన తర్వాత అందుబాటులో ఉండకుండా కేసీఆర్ భజన కార్యక్రమాల్లో నిమగ్నమైపోయారని ధ్వజమెత్తారు. దేవుడి మీద భక్తి గుండెల్లో ఉండాలి .. అభివృద్ధి చేతుల్లో ఉండాలని ఒకసారి ప్రజలందరూ ఆలోచించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రణవ్ గారి వెంట కాంగ్రెస్ నాయకులు వున్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు భరోసానిచ్చేది కాంగ్రెస్ పార్టీయే

మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : బడుగు, బలహీన వర్గాలకు భరోసానిచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగరావు ఆధ్వర్యంలో సోమవారం మంథని మండలం గోపాల్ పూర్, చిన్నఓదాల గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని ప్రతి ఇంటా ప్రభుత్వం అందజేసే పథకాలతో ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని కోరారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తోనే మంథని ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడంలో ప్రతి కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, సింగిల్విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, ఐఎన్టీయూసి జాతీయ ప్రధాన కార్యదర్శి పేరవేన లింగయ్య, మాజీ సర్పంచులు చంద్రు రాజమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సేమంతుల ఓదెలు, దొరగొల్ల శ్రీనివాస్, మేడ రాజయ్య, నాగుల రాజయ్య, దాసరి రమ-రాములు,కొండ మహేందర్, సదువలి,ఊట్ల అనిల్, ఎడ్ల రాజయ్య, పుప్పాల అశోక్, చెన్నవేన సదానందం, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు





# బీజేపీ భారీ బైక్ ర్యాలీ

కథలాపూర్, మే 6(ప్రజాజ్యోతి): లోక్సభ ఎన్నికలో భాగంగా కథలాపూర్ బిజేపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కలికోట నుండి అంబారిపేట్ , తాండ్రియాల మీదుగా గంభీర్పూర్, బొమ్మెన, దులూరు, దుంపేట, చింతకుంట, భూషణరావుపేట, ఉట్పెల్లి, పెగ్గెర్ల వరకు కొనసాగింది. యువత పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీజేపీని గెలిపిస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుంచి వేములవాడ అసెంబ్లీ నియోజవర్గ ప్రాంతానికి అధిక నిదులు మంజూరయ్యే అవకాశముందని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ను గెలిపిస్తే ఉపయోగమేమీ ఉండదన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరావు, బద్రి సత్యం, జలంధర్ రెడ్డి, ప్రతాప్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు మద్దతుగా ప్రచారం**

మల్యాల, మే 6 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం మ్యాడం పెల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సోమవారం బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్,అశోక్,రంజిత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధం

**పరామర్శించిన ఎమ్మెల్యే**



కొడిమ్యాల,మే 06,(ప్రజాజ్యోతి):మండల కేంద్రానికి చెందిన దండుగుల శేఖర్ అనే వ్యక్తికి చెందిన నివాస గుడిసె సోమవారం రోజున ప్రమాదవశాత్తు దగ్ధం అయింది.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఘటన స్థలాన్ని పరిశీలించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద అయిదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.రాబోవు రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లలో ఒడ్డేరా కాలనీకి చెందిన ప్రతి ఒక్కరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.మాజీ ఉప సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి నాలుగు వేల రూపాయల ఆర్థిక సాయం,వి-మార్ట్ యాజమాన్యం బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ రాజ నర్సింగరావు,నాయకులు నారాయణ గౌడ్,జితేందర్ రెడ్డి,కమలాకర్ రెడ్డి,నాగార్జున,సురేందర్ రెడ్డి, నర్సయ్య, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ**

## ఇంచార్జ్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట, మే6( ప్రజా జ్యోతి): కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి 55 వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాథ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మామిడి పండ్లు, స్వీట్లు, ఎగ్స్, బ్రేడ్లు అరటి పండ్లు పిల్లలకు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఉప ఎన్నికల సమయంలో కొలను హనుమంత రెడ్డి జమ్మికుంట వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం చాలాకష్టపడ్డారు అని అతని సేవలను గుర్తించి నేడు హనుమంత రెడ్డి జన్మదినం సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యం డి సజ్జు, ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు, నవదీప్, శివ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో కనిపించని అభివృద్ధి

**మెజార్టీ ప్రజాసంక్షేమాన్ని మరిచిపోయిన బీజేపీ**
**బిఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలింది**
**కాంగ్రెస్ పార్టీతోనే అబివృద్ధి, సంక్షేమం సాధ్యం**
**మాజీ శాసనసభ్యులు టిపిసిసి స్పోక్స్ పర్సన్ కటకం మృత్యుంజయం**



కరీంనగర్, మే 6, (ప్రజాజ్యోతి): పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, ప్రజాసంక్షేమం నొచ్చుకోలేదని మాజీ శాసనసభ్యులు టిపిసిసి స్పోక్స్ పర్సన్ కటకం మృత్యుంజయం అన్నారు. ఆయన మాట్లాడుతూ మెజార్టీ ప్రజాసంక్షేమాన్ని బిజెపి ఏనాడు మరిచిపోయిందని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి చేయని పనులు ఇప్పుడు మళ్లీ గెలిస్తే పనులు చేస్తామని చెబుతూ ఉన్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా అభివృద్ధి విషయంలో వెనుకబడిన బిఆర్ఎస్ నేత కేసిఆర్ కు తెలంగాణ పదాన్ని ఉచ్చరించే హక్కు లేదన్నారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి పార్టీ నుండి తెలంగాణ పదాన్ని తొలగించి తన గొయ్యి తానే కేసీఆర్ తవ్వుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు, కళాకారులు, కవులు, విద్యార్థుల ఉద్యమాలతో 1200 మంది ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలిందని, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేసీఆర్ అవినీతి పాలనకు కేంద్ర బిందువు అయిందన్నారు. గ్రానైట్, ఇసుక మాఫియాలతో వాటి ఆనవాళ్లు లేకుండా చేశారన్నారు. ఒకటే నెంబర్ ప్లేట్ తో ఉన్న సుమారు 100 వాహనాల్లో ఇసుకను హైదరాబాద్ వంటి నగరాలకు తరలించిన అడిగే దిక్కులేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక అవసరాలకే ఇసుక తీసుకువెళ్లే అవకాశం కల్పించినాము. అది కూడా ట్రాక్టర్లతో మాత్రమేనన్నారు. కాంగ్రెస్కు ఎనిమిది, బిజెపికి ఎనిమిది సీట్లు పంచుకున్నారని, హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీకి ఏమి సీట్లు రావని చెప్పకనే చెప్పిండన్నారు. బిఆర్ఎస్ పార్టీ వారిని కరీంనగర్లో తీగల వంతెన కట్టమని ఎవడు అడిగిండని, బిఆర్ఎస్ వారు చేసినటువంటి పాపాలు నేడు ఈ రాష్ట్రానికి శాపాలుగా మారాయన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించకుండా కెసిఆర్ ను జైలుకు పంపించ లేదంటే కేసీఆర్ కు మోడీకి మధ్య ఉన్న చీకటి ఒప్పందం వల్లేనన్నారు. టిఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు ఉద్యమ పార్టీ అని, బిఆర్ఎస్ గా మార్చి మహారాష్ట్రలో సభ పెట్టడానికి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండి 50 వేల వాహనాల్లో తరలించింది నిజం కాదా అన్నారు. కాంగ్రెస్ పాలనలో గరీబి హటావో అంటే, బిజెపి, బిఆర్ఎస్ పాలనలో గరీబుకు హటావో అంటున్నారన్నారు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం పార్టీ కోసం గాంధీ కుటుంబం 196 కోట్లు దారా దత్తం చేసిందని, అదే కవిత ఆరు లక్షల గడియారం పెట్టుకుందని, మోడీ 10 లక్షల సూటు ధరిస్తాడని, ఎంతసేపు మీకు సంపద మీదనే ఆలోచన, రాముడు పేరుమీద బ్రతకాలని ఆలోచనలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ కు 13 నుండి 14 సీట్ల వరకు వస్తాయని ఆలోచనలో ఉందని, బిఆర్ఎస్ కు గుండు సున్న, బిజెపికి మూడు లేదా నాలుగు సీట్లు రావచ్చు, ఎంఐఎంకు ఒక సీటు వస్తుందని అన్నారు.

## మాజీ ఎంపీపీ ఏబూసి రామస్వామి బిజెపిలో చేరిక



జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి): జమ్మికుంట మాజీ ఎంపీపీ విద్యోదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఏబూసి రామస్వామి సోమవారం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జమ్మికుంట కి యువ సమ్మేళనం సమావేశం కి హాజరుకగా వారిని ఏబూసి ఇంటికి ఆహ్వానించగా ఆతిథ్యం స్వీకరించి ఏబూసి రామస్వామి ని పార్టీ కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు...ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఏబూసి రామస్వామి మాట్లాడుతూ నరేంద్ర మోడీ కి దేశం మీద ఉన్న భక్తి, ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్న తరుణంలో భారతదేశం బాగుండాలంటే మనందరం కమలం గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీ ని మళ్ళీ ప్రధాని చేయాలని అన్నారు..బీజేపీ పార్టీ బలపరిచిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ 12,000 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారి శ్రమకు మనం ఫలితాన్ని గెలిపించి అందించాలని అందుకోసమే తను బిజెపిలో చేరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్, బూతు అధ్యక్షుడు పొన్నగంటి రవికుమార్,ఆకుల పోచయ్య,పొనగంటి సతీష్, ఆదర్శ్, పొనగంటి ప్రశాంత్, పొన్నగంటి మల్లయ్య, పచ్చిమట్ల శ్రీకాంత్, సిరియాల విజయ్,బోనగిరి అరుణ్, అంజి, వెంకటేష్, కామిశెట్టి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో ప్రతిపక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ నిలుస్తుంది

**సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆవునూర్ దయాకర్ రావు**



వేములవాడ, మే 6, (ప్రజా జ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గ కార్యాలయంలో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంను సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆవు నూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని ప్రతిపక్ష హోదాను నిర్వహిస్తుందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో పార్టీ ఆదేశానుసారం కట్టుబడి ఉంటామని అన్నారు. అలాగే పార్టీకి కార్యకర్తలే ముఖ్య బలం అని, నాయకులు ఎందరూ పోయిన కార్యకర్తలు మాత్రం తెలుగుదేశం జెండాను వదలలేరని అన్నారు. వారి యొక్క సేవలను పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్,పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు,రాష్ట్ర అధికార ప్రతినిధి దామర సత్యం,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిలు మ్యాన వెంకటేశం,ఆడేపు లక్ష్మీనారాయణ,ఎస్సి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సదానందం,టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,చెట్కూరి నారాయణ గౌడ్,మాలోత్ సూర్యానాయక్,ప్రభాకర్ పెద్దనపల్లి రాములు,కడారి రాంరెడ్డి,సుద్దాల దేవయ్య,పంజా బాలరాజు,బింగి వెంకటేశం,జెట్టి కొమురయ్యా,రంగారావు,మిద్దె ప్రకాశ్, దత్త్రాద్రి,రామస్వామి గౌడ్,వెంకటేశం,దేవయ్య,నక్క రాజయ్య,బాష్ మియా,గుజ్జె అశోక్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి సభను**

## విజయవంతం చేయండి

**మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ పిలుపు**



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: నేడు సాయంత్రం 4 గంటలకు జరగబోయే ఎస్ ఆర్ ఆర్ మైదానంలో జన జాతర సభను విజయవంతం చేయాలని ఐదవ జోన్ కాంగ్రెస్ కార్యకర్తలకు మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మన కరీంనగర్ లో లోక్ సభ అభ్యర్థి జగపతిరావు తనయుడు వ్యభిచాల రాజేందర్ రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ గా ఇవ్వాలని , కరీంనగర్ ను ఒలంపిక్ ఎగ్జిబిషన్ గా తీర్చిదిద్దడానికి , ఉన్నతమైన విద్యను కరీంనగర్ లోనే అందించడానికి రిజర్వేషన్ల రద్దు పై పోరాటం చేస్తానని వారు హామీ ఇచ్చారని తెలిపారు. భారతదేశంలో బిజెపి పార్టీ అన్నసరిస్తున్న విధానాలపై పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు అని , బీసీ మహిళలకు పార్లమెంటులో ప్రత్యేక హోదా కల్పిస్తారని రాహుల్ గాంధీని కూడా ప్రధానమంత్రిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ మునిగంటి అనిల్ , గడ్డం శ్రీరాములు , దేవన పెల్లి రమాకాంత్ , గంధం శ్రీనివాస్ , గడమల్ల శ్రీనివాస్ , పురుషోత్తం , దూలం అంజయ్య, ఉయ్యాల లక్కీ గౌడ్, వివేక్, శరత్చంద్ర , జ్యోతి , మహాలక్షి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జన జాతర సభ స్థలన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



కరీంనగర్, మే 6, (ప్రజా జ్యోతి): కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో లో మంగళ వారం నిర్వహించనున్న జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న సందర్భంగా ఏర్పాట్లపై పర్యవేక్షించేందుకుగాను నేడు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి సభాస్థలితో పాటు హెలిపాడ్ ప్రదేశాన్ని పరిశీలించారు. దాదాపు 50 వేల మంది ఈ సభకు హాజరు కానున్న ఎందుకు తగిన ఏర్పాట్లు చేయాలని మంచినీరు, మజ్జిగతో పాటు మహిళలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అన్ని చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సభను పర్యవేక్షిస్తున్న బాధ్యులకు సూచించారు. కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మల్యాల సుజిత్ కుమార్, అన్నమనేని నర్సింగరావు, ఎస్.కె సిరాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నేతలు అబ్దుల్ రెహమాన్, ఎస్ ఏ మోసీన్, ముస్తాక్ అహ్మద్, గోపాల్ రెడ్డి, పొన్నం మధు మొహమ్మద్ ఆమీర్ తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచార జోరు

సిరిసిల్ల, మే 6, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో జోరందుకున్నారు. గత పది యేండ్ల కాలంలో బిఆర్ఎస్ దోపిడికి వెన్ను తన్నుగా ఉన్న బిజెపినీ 100 మీటర్ల గొయ్యి తీసి బొంద పెట్టాలని ప్రజలను కోరారు. విద్యావంతుడు,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం తన సొంత మేనిఫెస్టోను రూపొందించి విద్యార్థులకు ప్రజలకు మంచి చేస్తా అంటున్న మన వెలిచాల రాజేందర్ రావుని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నారని, కరీంనగర్ పార్లమెంట్లో కాంగ్రెస్ జెండా ఎగరడం తద్యం అన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ నరేష్,మాజీ ఏఎంసి డైరెక్టర్ బైరి రమేష్, మాజీ వార్డు మెంబర్, న్యాయవాది రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్చిలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రార్థనలు



జగిత్యాల రూరల్, మే 5, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణ తారక రామ్ నగర్ అర్బన్ కాలనీలో ఉన్న (యఫ్సిజియమ్) చర్చిలో ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయాన్ని సాధించాలని మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి యేసు ప్రభువును వేడుకున్నారు. అనంతరం పవిత్రమైన ప్రభు మందిరముకు ముఖ్యఅతిథిగా వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాలా జ్యోతికి యేసు ప్రభువు దీవెనలు ఉండాలని పాస్టర్ సిల్వాన్ లు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నటచలం విగ్నేష్, సామ్రాట్, మాజీ సర్పంచ్ కొండా శీను, వేణుగోపాల్, జెల్లా రవీందర్, షేక్ దస్తగిరి, సిరాజ్, ఇమ్రాన్ లు పాల్గొన్నారు.

## బండి గెలుపుకై భారీ బైక్ ర్యాలీ



కొడిమ్యాల,మే 06,(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలో సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ ఆఫీసు వద్ద జెండాను ఊపి ర్యాలీ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గానికి బండి చేసిన సేవలను వివరించారు.రానున్న ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బండి సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించి,నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఎర్రగుళ్ల శ్రీనివాస్ యాదవ్,నరసింహ రెడ్డి, కార్తీక్,నాగరాజు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర

**బిజెపికి గెలిస్తే రిజర్వేషన్లు రూపు మాపుతోంది**
**రష్యా మాదిరిగా నియంత పాలనకు పాల్పడుతుంది..**
**అంబేద్కర్ విగ్రహాలు తొలగిస్తామంటున్న మూర్ఖులకు ఓటేద్దామా?**
**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్, మే 6, (ప్రజాజ్యోతి): దేశంలోని ప్రజలను మభ్యపెట్టి, 400 సీట్లు సాధించి రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర పన్నుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. నగరంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిపిఐ గ్రామ, మండల కార్యదర్శి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశానికి రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి అధ్యక్షతన జరిగిన సభలో రాజేందర్ రావు మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు చాలా ప్రాధాన్యత సంచరించుకున్నాయని, ముఖ్యంగా నియంత పాలనతో ముందుకు సాగుతున్న బిజెపికి, రామ రాజ్యం దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ కి మధ్య ఉద్యమం జరగబోతుందన్నారు. బిజెపి గెలిస్తే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను తొలగిస్తామని ఒకరు, రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని మరొకరు, రిజర్వేషన్లను



రూపుమాపుతామని ఇంకొకరు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే ఉత్తర భారత దేశంలో బిజెపి పని అయిపోయిందని, మిగతా ప్రాంతాల్లోనూ బిజెపిని బొంద పెట్టేందుకు ఇండియా కూటమిలోని కమ్యూనిస్ట్ ల కృషి గర్హానియమన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డిలు మాట్లాడుతూ 100 కోట్ల లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ చేసిన బిజెపి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వేలకోట్ల అవినీతికి పాల్పడిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఎందుకు వదిలింది అని ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర రదసారథిగా చురుగ్గా పనిచేసే బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. 89 మంది దత్తపుత్రులను ఏర్పాటు చేసుకొని ప్రజాధనాన్ని లూటి చేసి స్విస్ బ్యాంకులకు తరలించిన బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణలోని ఒక సీట్లోనూ సిపిఐ పోటీ చేయనప్పటికీ బిజెపిని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు.

# జిల్లాలను ఎత్తి వేస్తారనే బీఆర్ఎస్ నేతల మాటలు అవాస్తవం

**కేటీఆర్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి**
**ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతల డ్రామాలు**

తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ

సిరిసిల్ల, మే 6, (ప్రజాజ్యోతి): జిల్లాలను ఎత్తి వేస్తారని బీఆర్ఎస్ నేతలు అంటున్న మాటల్లో నిజం లేదని తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ తెలిపారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిఅరెస్ నాయకుల అసత్య ప్రచారాలను చూసి సమాజం సిగ్గుపడుతుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడి పోతామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు కొత్త డ్రామాలకు తెరదించారని మండిపడ్డారు. ఎమ్మెల్యే కేటీఆర్ సూచనల ప్రకారమే కొందరు గులాబీ నేతలు అసత్య ప్రచారాలకు తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమాలు చేశామని, జైల్లకు వెళ్లామని గుర్తు చేశారు. జిల్లాలను ఎత్తి వేస్తారని కొందరు బీఆర్ఎస్ నేతలు పుకార్లు పుట్టిస్తున్నారని, జిల్లా ఏర్పాటు కోసం పోరాడితే అప్పట్లో కేటీఆర్ జిల్లా ఏర్పాటు కాదని చెప్పారని గుర్తు చేశారు. జిల్లా ఏర్పాటు కోసం పార్టీలకు అతీతంగా, కుల,మతాలకు అతీతంగా రాజన్నసిరిసిల్ల జిల్లా ఏర్పాటు కోసం పోరాడాం అని, జిల్లా ఏర్పాటు ఉద్యమంలో కేసుల లాఠీ దెబ్బలు తిన్నామని, కేసుల పాలు అయ్యామని తెలిపారు. జిల్లా కోసం పోరాటం చేస్తే ఉద్యమానికి తలొగ్గి జిల్లాను ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో ఒక్క ఎంపీ సీటు గెలవని తెలిసే బీఆర్ఎస్ అసత్య ప్రచారాలకు నాంది పలికారన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి మాట అబద్ధమే, పరిపాలన అబద్ధమేనని, పది సంవత్సరాలు అబద్దాల పరిపాలన సాగించింది బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లాను ఏత్తి వేస్తారని ప్రచారం చేస్తున్నరంటే, ఓడిపోతమనే బయం వారిలో పట్టుకుందన్నారు. బీఆర్ఎస్ నేతల ప్రచారాన్ని ఖండిస్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక బీఆర్ఎస్ నేతల ఆటలు సాగడం లేదని, అందుకే ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాను ఎత్తి వేస్తారని కేటీఆర్ తన చెంచా గాళ్ళతో ప్రెస్ మీట్ లు పెట్టిపిస్తున్నారన్నారు. జిల్లాను ఎత్తి వేసే పరిస్థితి లేదని, బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. జిల్లా ఇవ్వకుండా చేసిన కేటీఆర్ ను ఇక్కడికి రాకుండా ప్రజలు చేస్తే, జిల్లాను ఇచ్చిండ




న్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడినా మాటలను వక్రీకరించి, అసత్య ప్రచారాలకు గులాబీ లీడర్లు పాల్పడుతున్నారన్నారు. జిల్లా ఉద్యమంలో జిల్లా సాధన కోసం రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు తెలిపిన విషయం మరవద్దన్నారు. పద్మశాలిలా పొట్ట కొట్టి, వాళ్ళ శ్రమ దోచుకున్న వ్యక్తి కేటీఆర్ అన్నారు. వాళ్లకు రావాల్సిన బకాయిలను పెడింగ్ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు, తంగాళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ,సోమిశెట్టి దశరథం,ఎంపీటీసీ బైరినేని రాము,లింగంపల్లి మదుకర్,కంసాల మల్లేశం,గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్,కటకం రాజశేఖర్,పోకల సాయి,గుగ్గిళ్ళ భరత్ గౌడ్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ళు మంత్రిగా సిరిసిల్ల ప్రజలను పట్టించుకోని కేటీఆర్

**సిరిసిల్ల బీఆర్ఎస్ మార్జిన్ తగ్గుతుందని ప్రజలతో మమేకం**
**సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల, మే 6, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి సోమవారం పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ పై కెకె మహేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్బంగా కేకే మాట్లాడుతూ సిరిసిల్లలో బీఆర్ఎస్ పీఠం కదులుతుందని, దాదాపు 10 ఏళ్లుగా మంత్రిగా ఉన్న కేటీఆర్ ఏనాడు సిరిసిల్ల ప్రజలను పట్టించుకోలేదని, తీరా ప్రభుత్వం పడిపోయాక సిరిసిల్లలో సైతం బీఆర్ఎస్ మార్జిన్ తగ్గుతుందని భావించి వంగి వంగి దండాలు పెడుతూ ఎక్కడా లేని సర్కస్ ఫీట్లు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం 50 శాతం విద్యుత్ సబ్సిడీ ఇస్తే కేటీఆర్ ముందు చూపు లేని మూలంగా ఆ సబ్సిడీకి నేతన్నలు దూరమయ్యారని విమర్శించారు. సిరిసిల్లలో అన్ని మాఫియాలకు మూలం కేటీఆర్ అనుచరులేనని, సిరిసిల్లలో ల్యాండ్ మాఫియాకు, ఇసుక మాఫియాకు, మరెన్నో మాఫియాలకు మూలం కేటీఆర్ యేనని, మాఫియాల వెనుక కేటీఆర్ ఉండి కొంతమంది వ్యక్తులను ముందుంచి నడిపించాడని అన్నారు. నైన్త్ ప్యాకేజీని పట్టించుకోని కేటీఆర్ కేటీఆర్ మంత్రిగా ఉన్నన్ని నాళ్ళు 9 ప్యాకేజీని పట్టించుకున్న పాపాన పోలేదని, ఇక్కడ నీళ్లు తన తండ్రి ఫామ్ హౌస్ కు మల్లించి జిల్లా ప్రజలను మోసం చేశాడని అన్నారు. నైన్త్ ప్యాకేజీ పనులు పూర్తయితే రాజన్న సిరిసిల్లలోని అన్ని గ్రామాలు జల వనరులతో సస్యశ్యామలం అవుతాయని అన్నారు. కానీ కేటీఆర్ సవతితల్లి ప్రేమ సిరిసిల్ల ప్రజలపై ఉంచిన మూలంగా నైన్త్ ప్యాకేజీ పనులను కావాలనే ఆలస్యం చేశాడని అన్నారు. నేత కార్మికులను నట్టేట ముంచాడని, కేటీఆర్ మంత్రిగా ఉన్నన్ని రోజులు కేవలం బతుకమ్మ చీరల మీదనే దృష్టి సారించాడని, దానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను కుంటుపరిచాడని అన్నారు. డయ్యింగ్ పరిశ్రమను సైజింగ్ పరిశ్రమను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. బతుకమ్మ చీరల బకాయి బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం విడతల వారీగా తీరుస్తుందని అన్నారు. ఈ బతుకమ్మ చీరల వల్ల సామాన్య నేత కార్మికుల కంటే కేవలం కొంతమంది పెట్టుబడిదారులకే అధికంగా లబ్ది చేకూరింది అని అన్నారు. సిరిసిల్ల ప్రజలు కాంగ్రెస్ వైపే ఉంటారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తమ వంతుగా కృషి చేస్తారని గంటాపతంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, గుండ్లపల్లి రామానుజం, ఎల్లె లక్ష్మీనారాయణ, రెడ్యా నాయక్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కుడిక్యాల రవి, వేముల రవి, సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



## కాక అడుగుజాడల్లో వంశీకృష్ణ



మంథని, మే (ప్రజా జ్యోతి) : పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి యువకుడు విద్యావంతుడు కాకా వెంకటస్వామి ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న వంశీకృష్ణకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు గోటికార్ కిషన్ జి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వెంకటస్వామి (కాక) సింగరేణి కార్మికుల వేతనాల పెంపు సౌకర్యం కలిగించి కార్మిక లోకంలో విశేష మన్ననలు పొందారన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి 10 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల ప్రణాళిక ప్రజల ముందుకు రావడం యువకులను ప్రోత్సహించడం వల్ల గడ్డం వంశీ పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించడం శుభసూచికమన్నారు. దేశంలో 10 సంవత్సరాలు బీజేపీ పాలనలో నిరుద్యోగం ధరల పెరుగుదల దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం మతాల మధ్య చిచ్చు పెట్టడం వల్ల బిజెపి తిరిగి అధికారంలోకి రావడం కల్ల అన్నారు. మన రాష్ట్రంలో పది సంవత్సరాల రాక్షస నిరంకుశ దోపిడి పాలనను అంతమొందచిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒకటొకటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతున్న తరుణంలో పార్లమెంట్ స్థానంలో వంశీ పక్షాన ఈధర్ బాబు అందరు శాసనసభ్యులు విశేషాంగా కృషి చేస్తున్నారన్నారు. పార్లమెంటు నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెంది మన ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ కల్పనలో గడ్డం వంశి ముందుంటాడని వీరికి అన్ని వర్గాల ప్రజలు సహకరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అధ్యక్షులు గోటికార్ కిషన్ జి కోరారు.

## గంభీరావుపేటలో నూతన షాపింగ్ మాల్ ప్రారంభం



గంభీరావుపేట మే 6 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో ఎండి షాదిక్ నూతన షాపింగ్ మాల్ కొండూరి గాంధీ. చేతిలో మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాచుపల్లిలో గడప గడప ప్రచారం

కొడిమ్యాల, మే 06,(ప్రజాజ్యోతి):మండలంలోని నాచుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం సోమవారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,గాజుల శంకర్ గౌడ్,బర్ల లింగయ్య,లత తిరుమలేష్,సురేష్,తిరుపతి,నవీన్,విక్రమ్, భరత్,మాధవి తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల యావలో కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు

### బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఫైర్..






ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకు ఓట్ల యావే తప్ప ప్రజాసమస్యలపై పట్టింపు లేదని, బీఆరెస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆరోపించారు. ఒకరు దేవుని పేరు చెప్పి ఓట్లు అడిగితే... మరొకరు తండ్రి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. సోమవారం నగరంలోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నిప్పులు చెరిగారు.

ఈసందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే.... కరీంనగర్ ప్రజలు చైతన్య వంతులు... పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ప్యారాచూట్ ఎన్నికలప్పుడు తప్ప మళ్ళీ కనిపించడు. పార్టీ మారిన కార్పోరేటర్లు అవకాశ వాదులు. పార్లమెంట్ ఎన్నికలవేళ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు ఎన్నికల్లో నేను గెలిస్తే ఈ అభివృద్ధి చేస్తాం... ఆ అభివృద్ధి చేస్తామంటూ హామీలు ఇచ్చే నాయకులను చూశాం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తుంది బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఓట్లు పెట్టి ఓట్లు అడుగుతుంటే.. కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు తండ్రి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నాడు. కరీంనగర్ ప్రజలు ఎంపీగా బండి సంజయ్ కి ఐదు సంవత్సరాలు అవకాశమిస్తే అభివృద్ధి కోసం ఐదు రూపాయల కూడా తేలేదు బండి సంజయ్ ఎంపీగా తనను గెలిపించిన ప్రజల వద్దకు ఎన్నడు వెళ్లిన దాఖలాలు లేవు... ఏ సమావేశానికి హాజరైన పరిస్థితి లేదు. అభివృద్ధి కోసం నిధులు తేలేని అసమర్థ ఎంపీ బండి సంజయ్ ప్రజలకు క్షమాపణ చెప్పి ఓట్లు అడగాలి కాంగ్రెస్ బిజెపి అభ్యర్థుల వ్యవహార శైలిని కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారు కరీంనగర్ ప్రజలు చైతన్యవంతులు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు

ఎంపీగా గెలిచిన తర్వాత బండి సంజయ్ ఎప్పుడైనా ప్రజల్లోకి వచ్చారా... బోయినపల్లి వినోద్ కుమార్ తాను ఓడిపోయిన ప్రజల్లోనే ఉన్నారు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. బండి సంజయ్ కి ఓటు వేసి గెలిపించిన ప్రజలు.... ఆ తర్వాత వినోద్ కుమార్ ను ఎందుకు ఓడగొట్టామా అంటూ బాధపడ్డారు. అర్హత లేకున్నా కరీంనగర్కు స్మార్ట్ సిటీ హోదా తీసుకువచ్చిన ఘనత బోయినపల్లి వినోద్ కుమార్ ది కాదా ? కొత్తపెల్లి మనోహరాబాద్ రైల్వే లైన్... జాతీయ రహదారులు తీసుకువచ్చిన ఘనత వినోద్ కుమార్ ది కాదా ?యకరీంనగర్ కు ప్రతిరోజు నీటి సరఫరా పథకం తీసుకురావడానికి కృషి చేసింది వినోద్ కుమార్ కరీంనగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేబుల్ బ్రిడ్జి ఎంఆర్ఎఫ్ నిర్మాణాలకు కృషిచేసిన ఘనత కూడా వినోద్ కుమార్ దే కాంగ్రెస్ పాలనలో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణ పనులు ఎందుకు ఆగాయో ఒక్కసారైనా అడిగావా బండి సంజయ్ ఉత్తర తెలంగాణకే పర్యాటకంగా నిలిచిన కేబుల్ బ్రిడ్జి ఎందుకు కళ తప్పి... వెలవెల బోతుందో ఆరా తీశావా బండి సంజయ్ నీకు ఓట్లు తప్ప... ప్రజల ఇబ్బందులు అవసరం లేదా దేవుడి పేరు చెప్పి... సెంటిమెంటుతో ప్రజలను ఓట్లు అడగడం తప్ప నీకు వేరే తెలియదు కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ప్యారాచూట్... కేవలం ఎన్నికల సమయంలో తప్ప మళ్ళీ ఎన్నడు కనిపించడు ఇప్పుడు కూడా తండ్రి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నాడే తప్ప తాను గెలిస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేస్తాడో మాత్రం చెప్పడం లేదు. పార్టీ మారిన కార్పోరేటర్లు అవకాశవాదులు నిన్నటి వరకు కారు గుర్తుకు ఓటు వేయమని ప్రచారం చేసిన వారు... ఇప్పుడు కాంగ్రెస్ కు ఓటు వేయమని ప్రచారం చేయడాన్ని చూసి.. వారి వారి డివిజన్ల ప్రజలే నవ్వుకుంటున్నారు. మిమ్మల్ని గంగులనే నాయకులుగా తీర్చిదిద్దారనే విషయం మరచిపోయారా. మీ డివిజన్ లను అభివృద్ధి చేసింది కూడా గంగుల నే, బిఆర్ఎస్ లో పదవులు అనుభవించి ఇప్పుడు కాంగ్రెస్ లోకి వెళ్ళారు, అవకాశవాద రాజకీయాలకు మీరు కేరాఫ్ అడ్రస్ రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పేందుకు ఆయా డివిజన్ల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. 10 మంది కార్పోరేటర్లు పోతే బిఆర్ఎస్ జరిగే నష్టం ఏం లేదు. బిఆర్ఎస్ కు ఇలాంటి వెన్నుపోట్లు కొత్త కాదు... ఎన్నో పోట్లు తట్టుకుని నిలిచి... తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత... కెసిఆర్ ది...మబిఆర్ఎస్ పార్టీది. 10 మంది పోతే 100 మంది నాయకులు పుట్టుకొస్తారు. ఎవరు ఎన్ని రాజకీయాలు చేసినా.. పార్లమెంటు ఎన్నికల్లో గెలిచేది..నిలిచేది బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ మాత్రమే.వినోద్ కుమార్ ను గెలిపించేందుకు కరీంనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. సమావేశంలో, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యూత్ నగర అధ్యక్షులు కుల్దీ వర్మ, ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నగర అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిద్ కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ నియోజకవర్గ 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి ,55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సత్తినేని శ్రీనివాస్, ఒడ్నాల రాజు, మెరుగు శ్రీనివాస్, రాజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధిక మెజారిటీ తో పార్లమెంటుకు పంపాలి

### రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి కరీంనగర్ పార్లమెంట్ కో ఇంచార్జ్ కొండూరు గాంధి

గంభీరావుపేట మే 6(ప్రజా జ్యోతి) రైతుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఇంచార్జ్ కొండూరి గాంధీ పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు హమీద్ నాయకులతో కలిసి కొండూరు గాంధీ విలేకరుల సమావేశం నిర్వహించారు.తొందరలోనే వరి ధాన్యానికి మద్దతు ధరలతో పాటు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని,రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తామని, మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని మిగతావి తొందరలోనే అమలు చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, గ్యాస్ సిలిండర్ ధర తగ్గించామని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కొనియాడారు. బిఆర్ఎస్ హయాంలో గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై లో లెవెల్ వంతెనను తొలగించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక ప్రయాణికులు ఇబ్బంది పడితే దానికి బిఆర్ఎస్ కారణం అవుతుందని ఆరోపించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రైతుల విద్యార్థుల కొరకు అనేక పథకాలు చేపట్టారని, ప్రతిపక్ష పార్టీలు హామీలు అమలు కావడం లేదని కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. అందరూ చేతి గుర్తుకు ఓటేసి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావును లక్ష మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమీద్ పట్టణ శాఖ అధ్యక్షుడు పాప గారి రాజు బీసీ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు, నుస్రత్ ఎడబోయిన ప్రభాకర్, రాజిరెడ్డి, ఇస్మాయిల్, సురేష్, రామచంద్రం, వేంకటి , వెలిశల వెంకటి ఎర్ర నర్సయ్య మల్యాల రాజు వీర్ కొక్కురాజం బాలయ్య జంగం రాజులతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ముంజ భావనగౌడ్ ను అభినందించిన డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి) మే 6:.. పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ముంజ మమత రాజు గౌడ్ కూతురు ముంజ భావన గౌడ్ యూనివర్సల్ స్కూల్ పదవ తరగతిలో 9.8 జీపీఏ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని స్వీట్ తినిపించి శాలువా కప్పి అక్షింతలు చల్లి దీవించి రివార్డు ఇచ్చి సత్కరించడం జరిగింది. తన లక్ష్యం సివిల్ సర్వీస్ అని చెప్పడం చాలా సంతోషమని ఉన్నత లక్ష్యం పెట్టుకుని తను సాధించాలని కన్నాల గ్రామంలో మొట్టమొదటి గ్రూప్ వన్ ఆఫీసర్ కావాలని కన్నాల గ్రామం యొక్క కీర్తి దశదిశల వ్యాప్తించాలని పురోహిత సేవ మిత్ర తిరునాహరి శ్రీనివాస్. వైద్య సేవ రత్న బూర్ల మల్లేశం. తదితరులు ఆశీర్వదించారు..



## రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకొని రావాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

రామగుండం, అప్పన్నపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), పెద్దపల్లి, మే – 06:రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండం మండల కేంద్రం, పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లను, రశీదులను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముంజ భావనగౌడ్ ను అభినందించిన డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య



జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి) మే 6:.. పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ముంజ మమత రాజు గౌడ్ కూతురు ముంజ భావన గౌడ్ యూనివర్సల్ స్కూల్ పదవ తరగతిలో 9.8 జీపీఏ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని స్వీట్ తినిపించి శాలువా కప్పి అక్షింతలు చల్లి దీవించి రివార్డు ఇచ్చి సత్కరించడం జరిగింది. తన లక్ష్యం సివిల్ సర్వీస్ అని చెప్పడం చాలా సంతోషమని ఉన్నత లక్ష్యం పెట్టుకుని తను సాధించాలని కన్నాల గ్రామంలో మొట్ట మొదటి గ్రూప్ వన్ ఆఫీసర్ కావాలని కన్నాల గ్రామం యొక్క కీర్తి దశ దిశల వ్యాప్తించాలని పురోహిత సేవ మిత్ర తిరునాహరి శ్రీనివాస్. వైద్య సేవ రత్న బూర్ల మల్లేశం. తదితరులు ఆశీర్వదించారు..

# జీవితంలో సాధించిన మొదటి విజయం ప్రేరణతో మరిన్ని విజయాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు**
**క్రమశిక్షణ చాలా కీలకం**
**జిల్లాలో ఉపాధ్యాయుల కృషి ఫలితంగా**
**మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాం**
**10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,**
**ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను**
**సన్మానించిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి) మే –06:జీవితంలో సాధించిన మొదటి విజయం ప్రేరణతో మరిన్ని విజయాలు సాధించాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయలను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలో అద్భుతమైన ఫలితాలను సాధించిందని, మన జిల్లాలో 7,716 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 7,432 మంది విద్యార్థులు (96.32%) ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు చేసిన కృషి, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం, విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, పౌష్టికాహారం అందిస్తూ మార్నింగ్ వేకప్ కాల్స్, ఇంటి వద్ద ఫాలో అప్ చేయడం వంటి చర్యల ఫలితంగా మంచి ఫలితాలు వచ్చాయని, సప్లిమెంటరీ పరీక్షలో మిగిలిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే సంవత్సరంలో సైతం 10వ తరగతి విద్యార్థులపై ముందు నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని, వచ్చే సంవత్సరం మరింత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు సన్మానం నిర్వహించాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు వారి అభిరుచుల ప్రకారం ఆశయాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన కోసం నిర్విరామంగా, క్రమశిక్షణతో కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనకు నైపుణ్యం ఎంత ఉన్నప్పటికీ క్రమశిక్షణ, పట్టుదల లేకపోతే గొప్ప స్థాయికి చేరుకోలేమని, క్రమశిక్షణ పట్టుదల ఉంటే నైపుణ్యం తక్కువ ఉన్న వివిధ అంశాలను నేర్చుకొని గొప్ప స్థాయికి చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. మన జీవితంలో 10వ తరగతి ఫలితాలు మొదటి మెట్టు మాత్రమేనని, ఇదే విధంగా భవిష్యత్తులో సైతం క్రమశిక్షణతో వ్యవహరించి మంచి ఫలితాలు సాధించాలని, మన జీవితంలో మనం సాధించిన తొలి విజయాన్ని కొనసాగించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వచ్చే సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలు, గైడెన్స్ అందిస్తూ మెంటర్ గా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు తమ అనుభవాలను తెలియజేశారు. అనంతరం 10/10 జీపీఏ సాధించిన 6 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, 18 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను, అధికారులను కలెక్టర్ సన్మానించారు. జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల జూలపల్లి చారుబాశిని, పిట్టల శ్వేత, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల పెద్దపల్లి కి చెందిన పెండ్యాల అద్వైత, రామగుండం మండలం టిఎస్ఎంఎస్ లింగాపూర్ పాఠశాలకు చెందిన సిహెచ్ చందన, ఏ సాహితి, కేజీబీవీ పాఠశాల రామగిరి చెందిన శీలం అక్షయలను, పాఠశాల ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులను సన్మానించారు.అదేవిధంగా గుజరాత్ వాదనగర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు పెద్దపెల్లి జిల్లా నుండి ఎంపిక కాబడిన అప్పన్నపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, ఓదెల మండలం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పరిశే అభిజ్ఞ ను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పి.ఎం. షేక్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార ఖర్చు వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

**పెద్దపల్లి ఎన్నికల**
**వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే –06: ఎన్నికల ప్రచారం నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా అన్నారు.సోమవారం పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో రెండవ దశ సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రచార నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందని , తదుపరి సమావేశం మే 11 నాడు నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాల పరిశీలన కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 42 మంది అభ్యర్థులలో నేడు 36 మంది అభ్యర్థులు/ ఏజెంట్లు హాజరయ్యారని, సమావేశానికి హాజరు కాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, తదుపరి సమావేశానికి తప్పనిసరిగా అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలని, ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి 78 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 67 లక్షలకు పైగా విడుదల



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –06:పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 78 లక్షల 97 వేల 132 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ ఒక కోటి 67 లక్షల 37 వేల 32 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 31 లక్షల 44 వేల 790 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 24 లక్షల 20 వేల 190 రూపాయలు, .★మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 11 లక్షల 17 వేల 330 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 6 లక్షల 81 వేల 830 రూపాయలు విడుదల చేశామని అన్నారు . పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 85 వేల 500, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 32 లక్షల 98 వేల 210 రూపాయలు, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 55 లక్షల 88 వేల 222 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో16 లక్షల 66 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 11 లక్షల 60 వేల ఒక వంద రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.



## కాంగ్రెస్కు సీపీఐఎం సంపూర్ణ మద్దతు

**మతోన్మాద బిజెపి పార్టీని ఓడించండి**
**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య పిలుపు**

కాల్వ శ్రీరాంపూర్ (ప్రజా జ్యోతి) మే 6: పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకి సిపిఐ ఎం సంపూర్ణ మద్దతు ఇస్తూ మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని సిపిఐ ఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై యాకయ్య ప్రజలకు పిలుపునిచ్చారు కాలువ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరామరాజు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి మద్దతుగా సోమవారం రోజున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడెల్లి ముత్యంరావు జిల్లా కమిటీ సభ్యురాలు జ్యోతి పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సిపిఐ రవీందర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కార్యదర్శి మంద రాజేందర్ కల్లేపల్లి అశోక్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనా వీణ సదయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి మాజీ సర్పంచులు మాదాసి సతీష్ డొంకన విజయ మొగిలి తుల మనోహర్రావు నాయకులు సభని రాజమల్లు బంగారు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కుటుంబపాలనను అంతమొందిస్తా..

**పార్లమెంటు అభ్యర్థి గోమాసే శ్రీనివాస్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 6:ఇక్కడి ప్రజల సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలు చేస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనను అంతమొందిస్తానని బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ శపథం చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెద్దపల్లి ప్రజాసభలో ఆయన మాట్లాడుతూ 40యేళ్ళుగా పెద్దపల్లిని ఒకే కుటుంబం పాలిస్తోందని, ప్రజల కనీస అవసరాలను పట్టించుకునే తీరిక వారికి లేదని విమర్శించారు. పెద్దపల్లిలో బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు**

రాజన్న సిరిసిల్ల, మే 6, (ప్రజాజ్యోతి): అధికారులకు, సిబ్బందికి బందోబస్తు సందర్భంగా పూర్తి వివరాలతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బ్రీఫింగ్ ఇచ్చారు. ఈ నెల 08 వ తేదీన రోజున జిల్లా పరిధిలోని వేములవాడ పట్టణంలో పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వేములవాడ పట్టణంలోని మహారాజా గార్డెన్ లో ఏర్పాటు చేసిన బందోబస్తు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు పాల్గొని అధికారులకు, సిబ్బందికి పూర్తి వివరాలతో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ యొక్క పర్యటనలో భాగంగా దాదాపు 1200 మంది అధికారులు సిబ్బంది పాల్గొననున్నారు. బందోబస్తును 10 సెక్టార్ల గా విభజించి ఎస్పి మరియు అదనపు ఎస్పి స్తాయి అధికారులను బాధ్యులుగా నియమించడం జరిగింది. బందోబస్త్ కి వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లనే పూర్తి చేసినట్లు తెలిపారు. సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను పూర్తి అప్రమత్తతో ఐడి కార్డులను తప్పనిసరిగా ధరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. హెలికాప్టర్ వద్ద విధులు నిర్వహించేవారు అలర్ట్ గా ఉండాలని హెలికాప్టర్ వద్దకు ఎవరిని రానివ్వకూడదని సూచించారు. ప్రతి అధికారి బందోబస్తు కేటాయించిన ప్రాంతంపై పూర్తి అవగాహన, చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు, ఎస్ఐలు, ఇతర జిల్లా నుంచి వచ్చిన డిఎస్పీలు సి.ఐలు, ఎస్సైలు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## మీ ఇంటి బిడ్డను ఆదరించండి.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**6 గ్యారంటీ స్కీములను అందరికీ అందేలా చూస్తానని హామీ**
**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్**



ప్రజా జ్యోతి / హుజురాబాద్: మీ కంటి ముందు పుట్టి పెరిగిన బిడ్డను.. ఆదరించండి.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించండి అంటూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ గారు తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు. ప్రణవ్ గారు పుట్టి పెరిగిన గ్రామమైన సింగపూర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గారిని ను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళుతూ తాను మీ ఇంటి బిడ్డను ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఓటు వేసి గెలిపించాలని సింగపూర్ గ్రామ ప్రజలను కోరారు. మీ మధ్యలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ అందించే 6 గ్యారంటీ స్కీములను అందరికీ అందేలా చూస్తానని హామీ ఇస్తున్నాను. రాముడి రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిపరపు సంపత్ ,కొల్లురి కిరణ్,కిరణ్ రెడ్డి,తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ,మహిళలు , పాల్గొన్నారు.

# కాంగ్రెసోళ్లను నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతానం

**ప్రజాసంక్షేమం అభివృద్ధి గురించి మండల ప్రజలు ఆలోచన చేయాలే..**
**కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించునే బాధ్యత మండల ప్రజల అందరిది..**
**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



ముత్తారం మే, 06 (ప్రజా జ్యోతి)సోమవారం రోజు ఓడేడు గ్రామంలో బీఆర్ స్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఎంపీపీ వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఓటర్లను ఉద్దేశించి మన ఆయుధం ఓటు అని, ఓటు విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధూకర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు విలువ తెలుసుకోకపోతే మన బాగుపడుమని గుర్తించాలన్నారు. మన ఓటుతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన మంథని ఎమ్మెల్యే నిన్నటి వరకు అనేక సమావేశాల్లో భయభ్రాంతులకు గురి చేశారని, ఇప్పటి వరకు 35ఎంఎం ట్రైలర్ చూపించామని, ఇక నుంచి 70ఎంఎం సినిమా చూపిస్తామని మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అలాంటి ఎమ్మెల్యే ఈనాడు మన ఓటు కోసం ఉపాధి హామీ పని ప్రదేశాలకు వచ్చి గరీబోళ్ల నడుమ కింద కూర్చున్నాడని, ఓటుకు ఉన్న విలువ అలాంటిదని ఆయన వివరించారు. ఆనాడు ఓటు హక్కు కేవలం ధనవంతులు, విద్యావంతులు, భూస్వాములు, ఇన్‌కం టాక్స్ కట్టేవాళ్లకు ఉండేది అని డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ అందరికి ఓటుహక్కు ఉండాలని కొట్లాడి ఓటుహక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతున్నామని,మళ్లీ నమ్మితే ఐదేండ్లు ఆగమై పోతామని అన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలు చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా కేసీఆర్ ఇచ్చే రూ.2016పించన్ సొమ్మును రూ.2వేలు మాత్రమే ఇస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ప్రజలకు ఇబ్బందులు రానియ్యలేదని, ప్రజల అవసరాలను గుర్తించే పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏండ్లు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించానని, అభివృద్ధి పనులు చేస్తే బాగా డబ్బులు సంపాదించుకుంటున్నాడని కాంగ్రెసోళ్లు బదనాం చేసి ప్రజల నుంచి దూరం చేశారని అన్నారు 50ఏండ్లు వాళ్లు అధికారం ఇస్తే ఏం చేశారని ఆలోచన చేయాలన్నారు ఓడేడు బ్రిడ్జి పై చిత్తశుద్ధితో పనిచేసే ఉంటే బ్రిడ్జికి రాకపోదు అని అన్నారు ఇప్పటికైనా బ్రిడ్జిపై శ్రద్ధ చూపి, బ్రిడ్జిని పూర్తిచేసి ప్రజలకు అందించాలని తెలిపారు మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రజల్లోకి వచ్చిమాయమాటలు చెప్తున్నారని, అబద్ధాలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, అలాంటి అబద్ధాలను నమ్మి మళ్లీ మోసపోవద్దని ఆయన సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సేవలు, అభివృద్ధి పనులు చేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే మనకు అండగా ఉంటారని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకవుతారని ఆయన తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు గ్రామాల అధ్యక్షులు

# ఈవిఎం కమీషనింగ్ ప్రక్రియ అప్రమత్తంగా పూర్తి చేయాలి






**పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**
**రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం తనిఖీ చేసిన పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి**

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మే -06:పార్లమెంట్ ఎన్నికల కోసం ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం ఎన్టీపీసీ లోని టిటిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 1001 బ్యాలెట్, 371 కంట్రోల్ యూనిట్లు, 377 వివిప్యాట్ లు కమీషనింగ్ చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలు కమీషనింగ్ చేసే సమయంలో ఈవిఎం, వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని, యంత్రాలను కమీషనింగ్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి తనిఖీ చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

**అధికారులు ప్రజాప్రతినిధులు రాక కాలి కుర్చీలు దర్శనం**



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి) మే 6: ప్రతి మూడు నెలలకు ఒక్కరోజు ప్రజా సమస్యల కోసం చర్చించి పరిష్కరించడానికి ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్ అధ్యక్షతన తో మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం రోజున సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు హాజరు కాక నామమాత్రంగా జరిగింది ఖాళీ కృషిలే దర్శనమిచ్చాయి ఈ సమావేశాన్ని బట్టి చూస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు